నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
శుక్రవారం | అక్టోబర్ 04, 2024 | www.navatelangana.com

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

• ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



నవ తెలంగాణ - మహబూబ్‌నగర్

రాష్ట్రంలో అర్హులైన వారు ఎక్కడ ఉన్నా వారికి సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అందించేందుకే తెలంగాణ ఫ్యామిలీ డిజిటల్ కార్డుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురువారం శ్రీకారం చుట్టినట్లు మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. వన్ ఫ్యామిలీ వన్ డిజిటల్ కార్డు సర్వే కార్యక్రమాన్ని మహబూబ్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని సద్దలగుండు 37వ వార్డు లో ఆయన ప్రారంభించి మాట్లాడారు. పైలట్ ప్రాజెక్టుగా మహబూబ్ నగర్ మున్సిపాలిటీ లోని సద్దలగుండు ను ఎంపిక చెందినట్లు చెప్పారు. ఈ రోజు నుంచి వచ్చే 5 రోజుల పాటుగా అధికారులు ఇంటింటికీ వచ్చి ప్రజల సమాచారం సేకరించి పూర్తి సమాచారాన్ని నిక్షిప్తం చేస్తారని, ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకంనిజమైన లబ్దిదారులకు అందించేందుకు ఈ కార్డు ఉపయోగపడుతుందని అన్నారు. ఆరోగ్య శ్రీ, రైతు రుణమాఫీ, రైతు బంధు, రేషన్ సరుకులు, పెన్షన్ ఇలా ఎన్నో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అ ర్హులైన నిరుపేదలకే అందించాలనే ఉద్దేశంతో ఈ సర్వే చేస్తున్నామని చెప్పా రు. ప్రతి కుటుంబానికి చెందిన సభ్యుల అన్ని వివరాలు ఒకే కార్డులో పొందు పరిచి అందించేందుకు ఈ సర్వే చేస్తున్నామని, రాజస్తాన్ లాంటి రాష్ట్రం లో ఇప్పటికే ఈ ప్రక్రియ విజయవంతంగా నిర్వహిస్తున్నారని, అదే విధంగా మన రాష్ట్రంలో కూడా డిజిటల్ కార్డు అందుబాటులో తెచ్చేందుకు ఈ సర్వే కార్య క్రమం ప్రారంభమైంది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ స్వప్న లక్ష్మణ్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, మహబూబ్‌నగర్ అర్బన్ తహసీల్దార్ ఘన్సీరాం, గ్రామీణ తహసీల్దార్ సుందర్ రాజ్ , డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, రాములు యాదవ్, అజ్మత్ అలి, ఫయాజ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి పెద్దపీట..

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని 88 మంది లబ్ధిదా రులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇది ప్రజా ప్రభుత్వం అని, ప్రజలకు అండగా నిలుస్తూ అర్హులైన ప్రతి ఒక్క రికీ సంక్షేమ పథకాలను అందించేందుకు కృతనిశ్చయంతో ఉందని అ న్నారు . ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తుందని అన్నారు.ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ప్రజలకు ఏ సంక్షేమ పథకాలు ఆపకుండా, కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కార్యదర్శి టంకర కృష్ణయ్య యాదవ్ , యాదిరెడ్డి, రా ములు యాదవ్, మహబూబ్ నగర్ పురపాలక సంఘం కౌన్సిలర్లు రజియా అంజద్, పాషా, రాషెద్, మునీర్, చిన్న, జాజి మొగ్గ నర్సింహులు, నాయకులు ఫయాజ్, పీర్ సాదిక్ మహ్మద్, అవేజ్, నాగరాజు, మహమ్మద్ మోయిజ్, రా ములు యాదవ్, షా ఫైసల్, యూత్ కాంగ్రెస్ నాయకులు, అబ్దుల్ హక్, అనీల్ రెడ్డి, సల్మాన్, శ్రీనివాస్ , ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

మహాలక్ష్మి పథకం ప్రొసీడింగ్స్ పంపిణీ



నవ తెలంగాణ-గండీడ్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం మహిళల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతోందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జితేందర్ రెడ్డి అన్నారు.గురువారం మండలపరిధిలోని పగిడ్యాల, బల్సురుగొండ, పంచాంగల్ తండా,కొండాపూర్,మన్సూర్ పల్లి,మన్సూర్ పల్లి తండాలలోమహాలక్ష్మి పథకం లబ్ధిదారులకు గ్యాస్ సబ్సిడీ ప్రొసీడింగ్ పత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అయా గ్రామాలలో ఏర్పాటు చేసిన సమావేశాలలోఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారంటీలలో భాగంగా అర్హులైన ప్రతి కుటుంబానికి రూ. 500లకే గ్యాస్ సిలిండర్ అందిస్తుందని తెలిపారు. ఉమ్మడి మండల వ్యాప్తంగా7319మంది లబ్ధిదారులు సబ్సిడీ పొందారన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దేవన్న, ఎంపీఓ నరేందర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, కాంగ్రెస్ నాయకులు నరసింహారావు, పుల్లారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బాలయ్య, వివిధ గ్రామాల లబ్ధిదారులు పాల్గొన్నారు.

యాత్రికుడికి ఘన సన్మానం



నవ తెలంగాణ - మహబూబ్‌నగర్

ఇరాక్ దేశంలోని బాగ్దాద్ షరీఫ్ యాత్రకు వెళుతున్న జిల్లా కేంద్రానికి. చెందిన ప్రముఖ మత పెద్ద మౌలానా మొహ సిన్ పాషా ఖాద్రిని గురువారం జిల్లా కేంద్రంలో ఘనంగా సత్కరించారు. పూలమాలలు, శాలువాలతో సత్కరి ంచారు. జిల్లా ప్రజల క్షేమం కోసం ప్రార్థించాలని కోరారు. కార్యక్రమంలో స య్యద్ నూరుద్దీన్ హుస్సేనీ సాదిక్, సయ్యద్ హఫీజుద్దీన్ హుస్సేనీ, సయ్యద్ మహముద్ హుస్సేనీ, మహమ్మద్ ఖాజా ఖాన్, మహమ్మద్ మకిన్ అన్సారి, మహమ్మద్ హస్సాన్ అన్సారి తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్లలో మోస్తారు వర్షం

నవతెలంగాణ - జడ్చర్ల

జడ్చర్ల పట్టణంలో గురువారం మోస్తారు వర్షం కురిసింది. దీంతో బాదేపల్లి మార్కెట్ యార్డులో రైతన్నలు అమ్ముకోవడానికి తీసుకువచ్చిన మొక్కజొన్న ధాన్యం తడిసి కొట్టుకుపోయింది కష్టపడి పండించిన పంట ను అమ్ముకోవడానికి మార్కెట్ యార్డుకు తెచ్చిన ధాన్యం రైతు కండ్ల ఎదుట వర్షం నీటి ప్రవాహంలో కొట్టుకుపోతుంటే దిక్కు తోచని స్థితిలో ధాన్యాన్ని కాపాడుకునేందుకు రైతులు పడరాని కష్టాలు పడ్డారు. దీంతో బాదేపల్లి మార్కెట్ యార్డులో గురువారం మొక్కజొన్న 6689 ధాన్యాన్ని రైతులు తీసుకువచ్చారు. ఈ క్రమంలో మార్కెట్ అధికారులు టెండర్ వేసి కాంటా చేయాల్సిన పరిస్థితి రైతులు అప్పటికే రాసులు పోసి ఉంచారు. ఉన్నట్టుండి ఒక్కసారి భారీ ఎత్తున వర్షం కురవడంతో ధాన్యం వర్షపు నీటిలోకి పోయింది తమకు తీవ్ర నష్టం జరిగిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.



రాష్ట్రస్థాయి పోటీలకు.. జడ్చర్ల విద్యార్థి జీవన్



నవతెలంగాణ - జడ్చర్ల

జడ్చర్ల ప్రభుత్వ కో ఎడ్యుకేషన్ జూనియర్ కాలేజీలో ఎంపీసీ ప్రథమ సంవత్సరం చదువు తున్న విద్యార్థి జీవన్ ఈ నెల 7,8 తేదీలో వరంగల్లు జిల్లా జరిగే 10 వ తెలంగాణా రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లాల 20 సంవత్సరాల లో పు బాల బాలికల అథ్లెటిక్స్ పోటీలలో పాలమూరు జిల్లా తరపున 400 మీటర్ల పరుగు పందెంలో , లాంగ్ జంప్‌లలో పాల్గొనే అవకాశం జీవన్‌కు వచ్చింది. జీవన్ మన జిల్లా నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్నాడు కళాశాల ప్రిన్సిపాల్ ఉమ మహేశ్వర్ , అధ్యాపకులు రామకృష్ణ గౌడ్ , రఘు రాంలు సంతోషం వ్యక్తం చేశారు . విద్యార్థి ఈ పోటీలలో పతకాలు తీసుకురావాలని, మహబూబ్‌నగర్ జిల్లాకు పేరు తీసుకురావాలని జీవన్ ను దీవించారు.

పత్తాలేని.. సీసీఐ

• దళారులకే గిట్టుబాటు..
రైతులకు అందని మద్ధతు ధర
• రైతుల దగ్గర కొని ని చేసుకుంటున్న వ్యాపారులు
• సీసీఐ ప్రారంభం కాగానే అమ్ముకునే యత్నం
• మరో నెల రోజులైన ఇదే పరిస్థితి
• గ్రామాలలో రైతులను ముంచుతున్న దళారులు





నవ తెలంగాణ - మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

రైతులకు గోడ దెబ్బ చెంప దెబ్బ అన్నట్లుగా ఉంది. అధిక వర్షాలకు నష్టపో యిన పత్తి రైతులకు దళారి వ్యాపారుల వల్ల తీవ్ర నష్టం వాటిల్లుతోంది.పత్తి మార్కెట్‌కి రావడం మొదలైనా... కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారి కొను గోలు ఇప్పటికీ మొదలు కాలేదు. ప్రతి ఏటా సీసీఐ కంటే బయట మార్కెట్లో అధిక ధరలు ఉన్నాయన్న కారణం చూపి సీసీఐ కొనుగోళ్లు ప్రారంభించలేదు. ఈ ఏడా ది తక్కువ ధరలకు పత్తిని కొంటున్న వ్యాపారస్తులు రైతుల నుంచి పాసు పుస్తకాలు సేకరించి మేమే రైతులమంటూ గిట్టుబాటు ధరను సీసీఐ నుంచి దళా రులు తీసుకు ంటు న్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సీసీఐని ప్రారం భించి నిజమైన రైతులకు న్యాయం చేయాలని రైతు సంఘా లు కోరుతున్నాయి.ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో సాగయ్యే పత్తి పంట మేలు రకంగా ఉంటుందనే పేరుంది. అయితే పత్తి అమ్మకాల సమయంలో తేమ ఉందని కలర్ వచ్చిం దని స్టేబుల్ రావడం లేదనే కారణం చూపి రైతుల ను దళారీ వ్యాపారులు నిలువునా ముంచుతున్నారు. మద్దతు ధరకు పత్తి అమ్ముకుందామంటే దిగుబడి వస్తున్న సీసీఐ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదు. మే లు రకమైన పత్తి క్వింటాలుకు రూ.7521లు మద్దతు ధర ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది . పొట్టి పింజ అయితే రూ.6,620 లు కింటాలుకు కొనుగోలు చేయాలని సీసీఐ కి ఆదేశాలు జారీ చేశారు. అయితే దళారీ వ్యాపారులు అధికా రులు కుమ్మక్కై పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు కాకుండా అడ్డుకుంటున్నారన్న విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికే గ్రామాలలోకి గుంటూరు నంద్యాల కర్ణాటక నుంచి దళారి వ్యాపారులు వచ్చి పట్టణాలలో మఖం వేశారు. వీరు గ్రామాలలోని చిన్న వ్యాపారులను ఒప్పందం చేసుకొని రైతు లను నిలువున ముంచుతున్నారు. పత్తిలో తేమ ఉం దని, ఎర్ర కలరు వచ్చిందని ,స్టిబుల్ రావడం లేదన్న కారణం చూపి అత్యల్ప ధర పెడుతున్నారు. రూ. 7,521 క్వింటాల్‌కు కొనుగోలు చేయాల్సి ఉండగా గ్రామాల్లో క్వింటాల్‌కు రూ.5 వేలకు మించి కొనుగోలు చేయడం లేదు. కొను గోలు చేసిన పత్తిని మిల్లులకు చేరవేయకుండా గోదాంలో ఉంచి సీసీఐ ప్రారంభం కాగానే రైతుల ద్వారా పాసు పుస్తకాలను తీసుకొని మేమే నిజమైన రైతులమని అమ్ముకోవడానికి సిద్ధమవుతున్నారు.8 నుంచి 12 శాతం తేమ ఉన్నా గిట్టుబాటు ధర చెల్లించాలి. అవగాహన లేని రైతుల నుంచి తక్కువ ధరకు కొని కోట్ల రూపా యలను సొమ్ము చేసుకుంటున్నారు. గత మూడు సంవత్సరాలుగా పత్తి దిగుబడి ధరలను చూస్తే విస్మయం కలుగుతుంది. 2022 సంవత్సరంలో నాగర్ కర్నూల్ జిల్లాలో 352429 ఎకరాలు సాగైంది. సీసీఐ ద్వారానే రైతులు తమ పత్తిని అమ్ముకున్నారు. 2023లో 235530 ఎకరాలలో 2024లో 210970 ఎకరాలు సాగు చేశారు. ఆ ఏడాది పూర్తిగా సీసీఐద్వారానే కొనుగోలు చేశారు. క్వింటాల్‌కు రూ. 5,900ల చొప్పున రైతుల అమ్ముకున్నారు. గద్వాల జిల్లా లో 2022లో 2,22,908 ఎకరాలు 2023లో 1,44, 075 ఎకరాలు 2024లో 1,20, 597 ఎకరాలు సాగు చేశారు. నారాయణపేట జిల్లాలో 2022లో 20, 5607 ఎకరాలు 2023లో 1,84,597 ఎకరాలు 2024లో 1, 65150 ఎకరాలు సాగు చేశారు. నారాయణపేట జిల్లాలో 20, 5607 ఎకరాలు 2023లో 1,84597 ఎకరాలు 2024లో 1,65,150 ఎకరాలు సాగు చేశారు. మహబూబ్‌నగర్ జిల్లాలో 2022లో 1,15,380 ఎకరాలు 2023లో 85630 ఎకరాలు 24 లో 79,128 ఎకరాలు సాగు చేశారు. మహబూబ్‌నగర్లో 2022లో 21689 ఎకరాలు 2023లో 17 411 ఎకరాలు 2024 లో 12301 ఎకరాలు సాగు చేశారు. అమ్ము కోవ డానికి గత, ఏడాది ప్రభుత్వం సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేరు. 20 22లో సిసిఐ ద్వారానే అమ్మకాలు చేశారు. 2023 లో మాత్రం సీసీఐ ద్వారా కొనుగోలు చేయలేదు. దీంతో చివరి సమయంలో రైతులు నష్టపోయారు. ఈ ఏడాది కూడా సీసీఐ ఇప్పటికీ కొనుగోలు ప్రారంభించకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 40 లక్షల క్వింటాళ్లకు పైగా దిగుబడి వస్తుంది. వ్యాపారులు గ్రామీణ ప్రాం తాలలో రైతులను మోసం చేసి ధరతోపాటు తూకంలోనూ మోసాలకు పాల్పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సీసీఐ ద్వారా కొనుగోలు చేసేలా ఏర్పాటు చేయాలని రైతు సంఘాలు కోరుతున్నాయి.

కొనుగోలు కేంద్రాలను త్వరలోనే ఏర్పాటు చేస్తాం

జడ్చర్ల మహబూబ్‌నగర్ పరిధిలో ఉండే పత్తిని కొనుగోలు చేయుటకు కాట న్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తాం. ఇప్పటికే ప్రభుత్వానికి నివేదిక అందజేశాం. అనుమతులు రాగానే పత్తి కొనుగోలుకు చర్యలు తీసుకుంటాం. రైతులు తక్కువ ధరలకు దళారులకు అమ్మి నష్టపోవద్దని విజ్ఞప్తి.

- బాలమణి ,
జిల్లా మార్కెటింగ్ అధికారి మహబూబ్‌నగర్.

సామాజిక, రాజకీయ, ఆర్థికంగా ఎదగాలి

• జేకే ట్రస్ట్ చైర్మన్ నర్సింహచారి

నవతెలంగాణ - నవాబ్ పేట

విశ్వబ్రాహ్మణులు సామాజిక రాజకీయ ఆర్థిక పరమైన పరిజ్ఞానం కలిగి ఉండాలి అని జేకే ట్రస్ట్ చైర్మన్ నర్సింహచారి అన్నారు. బుధవారం జేకే ట్రస్ట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మండలం విశ్వబ్రాహ్మణ/ విశ్వకర్మ సంఘం సమావేశమై సంఘం ఎదుగు దలతో పాటు సామాజిక ఆర్థిక రాజకీయ విషయా లపై చర్చించి సంఘం అభివృద్ధికి, తదితర అంశా లపై నిర్ణయాలు తీసుకోన్నారు. సంఘం అభివృద్ధికై జేకే ట్రస్ట్ డైరెక్టర్ వి. సుధాకర్ చారి(సుధాకర్ జువెలర్స్) తనవంతుగా రూ.56వేల రూపాయలు డొనేషన్ ఇచ్చారు. సంఘం తరపున వారికి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు వెంక టయ్య చారి.ఉపాధ్యక్షులు భోజయ్య చారి, ప్రధాన కార్యదర్శి పాండురంగ చారి, ట్రెజరర్



శ్రీనివాస చారి, సుధాకర్ ఆచారి, శేఖరా చారి, వీర బ్రహ్మచారి సంఘం నాయకులు సభ్యులు , కార్యకర్తలు పుట్టి మహేష్ కుమార్ పుట్టి తిరుపతయ్య, జోగు చందు.జోగు శేషు.రఘు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి అండగా .. కార్మిక సంఘం

• సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బీ.ఆంజనేయులు



నవతెలంగాణ - ఊరుకొండ

మృతి చెందిన గ్రామపంచాయతీ కార్మికుడు ఎల్లయ్య కుటుంబానికి గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) కార్మిక సంఘం ఎల్లవేళలా అండగా ఉంటుందని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బీ. ఆంజనేయులు అన్నారు. గురువారం ఊరుకొండ మండలంలోని రేవల్లి గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ కార్మికుడు ఎల్లయ్య(50) అకస్మాత్తుగా మృతి చెందిన విషయం తెలుసుకొని సీఐటీయూ నాయకులు, గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు రేవల్లి గ్రామానికి చేరుకుని ఆయన పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) నాయకులు కార్యకర్తలు, గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ ఊర్కొండ మండల అధ్యక్షులు పరశురాములు, వర్కర్స్ చంద్రయ్య, సత్యనారాయణ అంజయ్య, అల్లువేల, ఇదమ్మ, ఆంజనేయులు, జంగయ్య బాలస్వామి, హరి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

కులంపేరుతో దూషించిన వ్యక్తికి.. గ్రామస్తుల వినూత్న శిక్ష

నవాబ్‌పేట : మండలంలోని బుధవారం రాత్రి కాకర్ల పహాడ్ గ్రామానికి చెందిన పాశం రమేష్ దండు ఆనంద్ అనే వ్యక్తిని కులం పేరుతో దూర్భాషలాడాడని విషయంపై తోటి యువకులకు, గ్రామ పెద్దలకు జరిగిన విషయం ఆనంద్ చెప్పడంతో గురువారం ఉదయం రమేష్‌ను పెద్దలు అందరూ రచ్చ బండ దగ్గరకు పిలిపించారు. ఆనంద్‌ను దూషించిన విషయంపై ఖండించారు. చట్టపరంగా ఆనంద్ గనక పోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని రమేష్‌ను హెచ్చరించారు .గ్రామ పెద్దలందరూ ఆనంద్‌ను దూషించిన విష యంపై రమేష్‌ను తప్పుబట్టారు. క్షమించమని మరొకసారి ఇలాంటి తప్పు జరగదని , కులమత బేధాలు లేకుండా అందరం సమానత్వంతో సోదరభావంతో ఉంటా నని వేడుకున్నాడు . రమేష్ తరపున గ్రామ పెద్దలు కుదిర్చిన సయోధ్యతో ఆనంద్ కూడా ఒక విధంగా రమేష్‌ను క్షమించాడు. ఇందుకు దండు ఆనంద్ ఒక చిన్న కండీషన్ పెట్టాడు.. అదేమంటే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్ర హానికి పాలతో అభిషేకం చేయాలని డిమాండ్ చేశాడు. ఇందుకు రమేష్ ఒప్పు కొని గ్రామ పెద్దలు ఊరందరి సమక్షంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి కొబ్బరికాయ కొట్టి ఆనంద్ ను క్షమాపణలు కోరాడు. ఇక మీదట ఎవరిని ఇలా కులం పేరుతో దూషించనని కులపెద్దలందరిని వేడుకున్నాడు. ఇందుకు దండు ఆనంద్ ఈ గ్రామంలో మరొకసారి ఇలాంటి సమస్య వచ్చినట్లయితే సహించేది లేదని కచ్చితంగా చట్టపరంగా ముందుకు వెళ్తామని హెచ్చరించడంతో గ్రామ పెద్దలు కుల మతాలకు అతీతంగా ఉమ్మడి కుటుంబంగా కలిసి మెలిసి ఉండాలని సూచించడంతో సమస్య గ్రామంలోనే సద్దుమణిగింది.



ఉరేసుకొని యువతి బలవన్మరణం

నవతెలంగాణ - జడ్చర్ల



జడ్చర్ల పట్టణంలోని 8వ వార్డు హౌసింగ్ బోర్డ్ కాలనీలో నివాసముండే ప్రముఖ కళాకారుడు ఎద్దులజంగిరేడ్డి రెండవ కుమార్తె స్ఫూర్తి రెడ్డి బుధవారం రాత్రి 12:40గంటల సమయంలో బెడ్రూం లోఫ్యాన్ కు తన చున్ని తో ఉరివేసుకొని మృతి చెందింది. గమనించిన తల్లి రాగ జ్యోతి ఫోన్ చేసి జంగి రెడ్డి కి విషయం చెప్పింది. ప్రాణం ఉందేమోనని చుట్టుపక్కల వారి సాయంతో జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా డాక్టర్లు పరిశీలించి మృతిచెందినట్లు నిర్ధారించారు. తన కూతురు చావుకు కారణాలు తెలియదని , తగిన విచారణ చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. జంగి రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై మల్లేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

యువతి అదృశ్యం

• ఆచూకీ కోసం పోలీసులను ఆశ్రయించిన భర్త



నవతెలంగాణ - నవాబ్ పేట

నవాబ్ పేట మండల పరిధిలోని మరికల్ గ్రామానికి చెందిన బాను అనే యువతి గత నెల 29 తేదీ ఆదివారం ఉదయం అందాజ 10 గంటల నుంచి కనబడుట లేదు అని ఆచూకీ కనిపెట్టాలని ఆమె భర్త శివ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు.26న హైద్రాబాద్ లో నర్స్ జాబ్ కోసం వెళ్తానని చెప్పడంతో తాను నిరాకరించడంతో గొడవ జరిగింది అని ఆదివారం రోజు చెప్పకుండా ఇంట్లోంచి వెళ్లిపో యింది అని ఆమె ఫోన్ బంద్ ఉంది అని తమ బందువుల దగ్గర వెతికినా ఆచూకీ లభ్యం కాలేదని అన్నారు. భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన



నవ తెలంగాణ - రాజాపూర్ / బాలానగర్

దేవి నవరాత్రులలో భాగంగా రాజాపూర్ మండలం చోక్కంపేట్ గ్రామంలో గురువారం ప్రతిష్ఠించిన అమ్మవారి పూజలో ధూప,దీప నైవేద్యాలు సమర్పించి అమ్మవారి ఆశీస్సులు అందరికి ఉండాలని కోరుకుంటూ పూజలు నిర్వహి ంచారు. కార్యక్రమంలో యువకులు మహిళలు పాల్గొన్నారు.



అమ్మవారికి పూజలు..

దసరా నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని దేవి శరణార్థ దసరా వేడుకలు గురువారం బాలానగర్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఈ నెల 3 (గురువారం) నుంచి 12వ తేదీ వరకు పూజలు నిర్వహించడం ఉడిత్యాల గ్రామంలో శివాలయంలో భజన మండలి భక్తులు పూజలు నిర్వహిస్తున్నారు. బాలానగర్. చిన్న రే వెల్లి. పెద్ద రేవెల్లి. హేమాజీపూర్. కేతిరెడ్డిపల్లి గ్రామాలలో అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించి పూజలు నిర్వహి ంచారు. ఈ నెల 13వ తేదీన నిమ జ్జనం చేయడం జరుగుతుందని భక్తులు తెలిపారు.

నవతెలంగాణ
2
వనపర్తి
శుక్రవారం | అక్టోబర్ 4, 2024 | www.navatelangana.com

మంచినీటి సరఫరా సహాయకులకు శిక్షణ



నవతెలంగాణ-ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో గ్రామాల్లో మంచినీరు సరఫరా చేసే సహాయకుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్, అమరచింత మండలాలలోని వివిధ గ్రామాలలలో విధులు నిర్వహిస్తున్న మంచినీటి సహాయకులకు నీటి సరఫరా, పైపులైన్ పగిలినప్పుడు, రంధ్రాలు పడినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, సరి చేయు విధానాలపై ప్రయోగాత్మకంగా వివరించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ గ్రిడ్ డీఈ రామ సుబ్బారెడ్డి, ఏఈ ఉపేందర్ రెడ్డి ,వివిధ గ్రామాల మంచినీటి సరఫరా సహాయకులు పాల్గొన్నారు.

ఎస్పీని కలిసిన వీపనగండ్ల ఎస్సై రాణి

నవతెలంగాణ- వీపనగండ్ల

వీపనగండ్ల ఎస్సై రాణి గురువారం ఎస్పీ రావుల గిరిధర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేశారు. ఆమె ఇటీవల బాధ్యతలు చేపట్టినప్పుడు ఎస్పీ సెలవులో ఉండడంతో లాంఛనంగా ఎస్పీని కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విధుల్లో అప్రమత్తంగా ఉండాలని, శాంతి భద్రతల పరిరక్షణలో అశ్రద్ధ వహించొద్దని సూచించారు.



ఆశ వర్కర్లపై పని ఒత్తిడి పెంచొద్దు

- సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మండ్ల రాజు, పుట్ట ఆంజనేయులు



డీఎంహెచ్‌ఓకు వినతి పత్రం ఇస్తున్న ఆశ కార్యకర్తలు

నవతెలంగాణ- వనపర్తి

ఆశ వర్కర్లపై పని ఒత్తిడి పెంచొద్దని సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మండ్ల రాజు, పుట్ట ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఏ.బుచ్చమ్మ అధ్యక్షతన గురువారం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో వనపర్తి జిల్లా ఆశ వర్కర్స్ యూనియన్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ ఆశ వర్కర్లకు ఎలాంటి ట్రెనింగ్ ఇవ్వకుండా బీపీ, షుగర్ టెస్ట్ చేయాలని అధికారులు ఒత్తిడి తెస్తున్నారన్నారు. ల్యాబ్ టెక్నీషియన్ చేయాల్సిన పనులను ఆశా వర్కర్లతో చేయించడం సరైంది కాదన్నారు. అవగాహన లేని ఆశ వర్కర్లతో షుగర్, బీపీ టెస్టులు ఎలా చేయిస్తారన్నారు. ఎలాంటి ట్రెనింగ్ లేకండా ఆశ వర్కర్లతో టెస్టులు చేయించడం రాష్ట్రంలో ఎక్కడా లేదని కేవలం వనపర్తి జిల్లాలోనే చేయించడం సరికాదన్నారు. ఇది వారికి అదనపు పని అని అన్నారు. వారితో అనేక పనులను చేయిస్తున్న ప్రభుత్వం పారితోషకాలు ఇవ్వకుండా అదనపు చేయించుకోవడం వెట్టి చాకిరి వంటిది అన్నారు. ఇప్పటికీ పల్స్ పోలియో డబ్బులు రాలేదని, లెప్రసి సర్వే డబ్బులు రాలేదన్నారు. అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల సందర్భంగా పారితోషకాలు ఇప్పటికీ ఇవ్వలేదన్నారు. అదనపు పనులకు అదనపు పారితోషకాలు ఇవ్వాలని ఆశ వర్కర్లకు సంబంధం లేని పనులు చేయించరాదని, అధికారుల వేధింపులు ఆపాలని తదితర డిమాండ్లతో వనపర్తి డీఎంహెచ్‌ఓ జయచంద్ర మోహన్‌కు వినతి పత్రం ఇచ్చినట్లు తెలిపారు. ఆశాలకు సంబంధం లేని పనులు చేయించరాదని ఈ నెల 7 న కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కే.సునీత, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బొబ్బిలి నిక్సన్, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు గిరిజ, ఇందిరా, చిట్టెమ్మ, శాంతమ్మ, శ్యామల, సుజాత, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఎద్దుల లక్ష్మయ్యకు ఘన నివాళులు



నివాళులర్పిస్తున్న సీపీఎం మండల నాయకులు

నవతెలంగాణ- వీపనగండ్ల

మండల పరిధిలోని బొల్లారం గ్రామానికి చెందిన సీపీఎం కార్యకర్త ఎద్దుల లక్ష్మయ్య (77) అనారోగ్యంతో గురువారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సీపీఎం మండల కార్యదర్శి బాల్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు నాగిరెడ్డి, నాయకులు ఎం.కృష్ణయ్య, వీ.కృష్ణయ్య, బాలగౌడ్ తదితరులు లక్ష్మయ్య మృత దేహంపై ఎర్రజెండా కప్పి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో పార్టీ ఏర్పడిన తర్వాత నమ్మకమైన కార్యకర్తగా లక్ష్మయ్య ఉన్నారని, పేద ప్రజల బతుకులు మారాలంటే ఎర్రజెండానే మార్గమని నమ్మిన ఆయన తన కుటుంబాలను కూడా సీపీఎం పార్టీలో కొనసాగేలా ప్రోత్సహించిన వ్యక్తి అని కొనియాడారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటని , ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని పార్టీ కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. అనంతరం వారు లక్ష్మయ్య అంత్యక్రియలో పాల్గొన్నారు. వారి వెంట సీపీఎం గ్రామ నాయకులు రామకృష్ణ, తిరుపతయ్య బాలపీరు, వెంకటమ్మ తదితరులు ఉన్నారు.

అంతర్జాతీయ సాహిత్య సదస్సు బ్రోచర్ ఆవిష్కరణ



సదస్సు బ్రోచర్లు ఆవిష్కరిస్తున్న సాహితీ కళావేదిక సభ్యులు

నవతెలంగాణ- వనపర్తి

మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఎంవీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 23న జరిగే అంతర్జాతీయ తెలుగు సాహిత్య సదస్సును జయప్రదం చేయాలని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ కోరారు. సదస్సు బ్రోచర్‌ను గురువారం వనపర్తిలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ సుప్రసిద్ధ సాహితీవేత్త స్వర్గీయ కపిలవాయి లింగమూర్తి సాహిత్యానుశీలనం"అనే అంశంపై ఒక రోజు అంతర్జాతీయ సదస్సు ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ విధానంలో జరుగుతుందన్నారు. ఆసక్తి కలిగిన సాహితీ వేత్తలు పాల్గొనవచ్చని సూచించారు. కపిలవాయి లింగమూర్తి వ్యాస రచనలలో సామాజిక, చారిత్రక, ఆధ్యాత్మిక, కుల వృత్తులు, దేవాలయాల, స్థానిక చరిత్ర, సాహిత్య విమర్శ తదితర అంశాలపై 5 పేజీలకు మించకుండా తమ పరిశోధక వ్యాసాలను ఈ నెల 15 వ తేదీలోగా కళాశాల తెలుగు విభాగానికి పంపవలసి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాహితీ వేత్తలు బైరోజు చంద్రశేఖర్, డా.అంబటి భాను ప్రకాష్, డా.బి.శ్యాం సుందర్, ప్రధానోపాధ్యాయులు గణేష్ కుమార్, వరప్రసాద్ రావు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు బొద్దారెడ్డి, మహిపాల్ రెడ్డి, రవీందర్ గౌడ్, పసుపుల ప్రసాద్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

జూరాలలో 200 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి

నవతెలంగాణ-ఆత్మకూర్

ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టులలో వివిధ హయ్యర్, లోయర్ ప్రాజెక్టు నందు ఉత్పత్తి కొనసాగుతున్నట్లు ప్రాజెక్టు సూపరింటెండెంట్ ఇంజనీర్ సూరిబాబు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత 24 గంటల్లో జూరాల ప్రాజెక్టులో 5 యూనిట్లలో 225.267, మిలియన్ యూనిట్ల ఉత్పత్తి జరిగినట్లు అదేవిధంగా లోయర్ దూరాల ప్రాజెక్టు నందు 6 యూనిట్లలో 200.344 మిలియన్ల యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి కొనసాగినట్టు ఆయన పేర్కొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో ముందస్తు జాగ్రత్తలు: కలెక్టర్

నవతెలంగాణ- వనపర్తి

వరి ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. వరి కొనుగోలు, డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయుల నియామకంపై గురువారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, డీజీపీతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఈ సారి సన్నరకం వరి ధాన్యానికి రైతులకు క్వింటాలుకు రూ.500 చొప్పున అదనంగా ఇవ్వడం జరుగుతుంది కావున సన్న, దొడ్డు రకం ధాన్యం వేరు వేరుగా కొనాలని సూచించారు. తాలు అని తరుగు తీసే కొనుగోలు కేంద్రాలు లేదా మిల్లులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లో తరుగు తీయడానికి వీలు లేదన్నారు. ధాన్యం వర్షాలకు తడిచిపోకుండా అవసరమైన తాడ్పలిన్‌లు అందుబాటులో ఉంచుకోవడమే కాకుండా ఎప్పటికప్పుడు ధాన్యాన్ని మిల్లులకు పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సీఎంఆర్ రైస్ వంద శాతం ఇవ్వని మిల్లులకు వరి ధాన్యం కేటాయించవద్దని ఆదేశించారు. డీఎస్సీ అభ్యర్థులకు ఈ నెల 9వ తేదీన హైదారాబాద్‌లోని లాల్ బహదూర్ శాస్త్రి స్టేడియంలో నియామక పత్రాలు అందజేయనున్నందున రెండు రోజుల్లో ధ్రువ పత్రాల పరిశీలన పూర్తి చేయాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ జిల్లాలో 300కు పైగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరిగిం దన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి ఒక నిర్దిష్ట నెంబర్ కేటాయించి వరి బస్తాలపై కొనుగోలు కేంద్రం నెంబరుతో పాటు సన్న రకం, దొడ్డు రకం ధాన్యం అనే వివరాలు ముద్ర వేయడం జరుగుతుందని తెలిపారు. ధాన్యం తడిచి పోకుండా ఆరు గంటల ముందుగానే వాతావరణ రిపోర్టు సంబంధిత కొనుగోలు కేంద్రానికి సమాచారం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సరిపడా గన్ని బ్యాగులు, టార్పాలిన్‌లు, వరి ఆరబెట్టి మొబైల్ యంత్రాలు, తాలు వేరు చేసే యంత్రాలు కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. జిల్లాలో ఒక ఫిర్యాదు కేంద్రం, కంట్రోల్ రూం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎవరైనా రైతులు దొడ్డు రకం వడ్లను సన్న రకం అని వాదిస్తే వెంటనే పరిష్కరించేందుకు మైక్రో మీటర్‌తో వ్యవసాయ విస్తీర్ణాధికారి లేదా మండల వ్యవసాయ అధికారి సిద్ధంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో 1,87,097 ఎకరాల్లో వరి సాగు చేయడం జరిగిందని, అందులో దాదాపు 3.89 లక్షల మెట్రిక్ టన్నులసన్న రకం, 1.4 లక్షల మెట్రిక్ టన్నులు ఏ గ్రేడ్ వరి పంట వచ్చే అవకాశం ఉన్నట్లు తెలియజేశారు. డీఎస్సీపై మాట్లాడుతూ రెండు రోజుల్లో 1:3 నిష్పత్తిలో పిలిచిన అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాలు పరిశీలించి జిల్లాలోని ఖాళీల ప్రకారం ఉపాధ్యాయ పోస్టుల నియామకం పూర్తి చేయనున్నట్లు తెలిపారు. విడియో కాన్ఫరెన్స్‌లో ఎస్పీ ఆర్.గిరిధర్, అదనపు కలక్టర్లు సంచిత్ గంగ్వార్, యం.నగేష్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి ఉమాదేవి, వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, సివిల్ సప్లై అధికారి కాశివిశ్వనాథ్, డీఎం.ఇర్ఫాన్, కోఆపరేటివ్ అధికారి ప్రసాద్‌రావు, మార్కెటింగ్ అధికారి స్వరన్ సింగ్, అడిషనల్ డీఆర్డీఓ అరుణ, డీఎస్పీ వేంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి



సమావేశంలో పాల్గొన్న కలెక్టర్, జిల్లా అధికారులు

అందరి వివరాలు సేకరించాలి

తెలంగాణ కుటుంబ గుర్తింపు కార్డు కోసం ప్రతి ఇంటి నుండి వివరాలు సేకరించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలక్టర్ సంచిత్ గంగ్వార్‌తో కలిసి డిజిటల్ సర్వే బృంద సభ్యులకు శిక్షణ ఇచ్చారు. గ్రామ పంచాయతీకి రెండు బృందాలు, మున్సిపల్ వార్డుకు 3 బృందాలను ఏర్పాటు చేసి ప్రతి బృందానికి టిం లీడర్‌గా తహసీల్దార్, ఎంపీడీఓ స్థాయి అధికారిని నియమించారు. అక్టోబర్ 7 సాయంత్రం లోపు సర్వే పూర్తి చేసేందుకు గడువు విధించారు. కుటుంబంలో ఎక్కువ వయస్సు కలిగిన మహిళను కుటుంబ యజమానిగా గుర్తించాలని, ప్రతి కుటుంబం ప్రతి వ్యక్తి సర్వేలో నమోదు కావాలని ఆదేశించారు. కుటుంబ సర్వేలో ఆధారాలు అడగాల్సిన అవసరం లేదని, కుటుంబ సభ్యులు చెప్పిన రీతిగా వివరాలు నమోదు చేసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి ఉమాదేవి, మున్సిపల్ కమిషనర్ పూర్ణ చందర్, డీపీఓ, తహసీల్దార్లు రాజు, రమేష్ రెడ్డి, కలెక్టరేట్ ఏవో భానుప్రకాష్, బృంద సభ్యులు, వార్డు ఆఫీసర్లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

సమావేశానికి విధిగా హాజరు కావాలి

రోడ్డు భద్రతా సమావేశానికి సంబంధిత అధికారులు అందరూ విధిగా హాజరు కావాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం రోడ్లు భావనాల శాఖ ఆధ్వర్యంలో కలక్టర్ అధ్యక్షతన రోడ్డు భద్రతా త్రైమాసిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సంబంధిత అధికారులు కొందరు హాజరు కాక పోవడంతో వారికి షోకాజ్ నోటీస్ జారీ చేసి వచ్చే వారం పూర్తి స్థాయి సమావేశం నిర్వహించాల్సిగా రోడ్లు భవనాలు శాఖ కార్యనిర్వహక ఇంజనీరును కలెక్టర్ ఆదేశించారు. రోడ్డు భద్రతపై గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు, వాటి అమలుపై పూర్తి నివేదికలు సమావేశంలో లిఖిత పూర్వకంగా ఇవ్వాలని ఆదేశించారు. జాతీయ రహదారిపై గుర్తించిన ప్రమాదభరిత బ్లాక్ స్పాట్‌లు, తీసుకున్న భద్రత చర్యలు, హెల్మెట్ ధరించని రైడర్లు, పరిమితికి మించి ప్రయాణం చేసే వాహన చొదకుల పై వేసిన జరిమానాలు తదితర పూర్తి నివేదికలతో సమావేశానికి రావాలని ఆదేశించారు. ఈ సమావేశంలో రోడ్లు భవనాలు కార్యనిర్వహక ఇంజనీరు దేశ్యానాయక్, పంచాయతీరాజ్ కార్యనిర్వహక ఇంజనీరు మల్లయ్య, డీఎస్పీ కృష్ణకిషోర్, ఆర్టీవో మానస, జాతీయ రహదారి విభాగ అధికారి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా దేవి శరన్నవరాత్రోత్సవాలు

- భక్తి శ్రద్ధలతో దుర్గాదేవి విగ్రహాల ప్రతిష్ఠ
- బతుకమ్మలతో అలరించిన మహిళలు



పెబ్బేరులో దుర్గాదేవి విగ్రహాన్ని ఊరేగింపుగా తెస్తున్న పట్టణప్రజలు

నవతెలంగాణ- పెబ్బేరు

పెబ్బేరు పట్టణంలో గురువారం దేవి శరన్న వరాత్రోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. భవానీసేన యూత్, తొగుటవీర క్షత్రియ సంఘం, వాసవీమాత ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో దుర్గాదేవి విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా భక్తాంజనేయస్వామి ఆలయం నుంచి కళశాలు, బతుకమ్మలతో, భజన సంకీర్తనల మధ్య అమ్మవారి విగ్రహాలను పుర వీధుల గుండా ఊరేగిస్తూ ఆయా ఆలయాల్లో ఏర్పాటు చేసిన మండపాల్లో ప్రతిష్ఠించారు. శోభాయాత్రలో మహిళలు బతుకమ్మలతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా ఆలయాల కమిటీ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మదనాపురం మండలంలో..

మదనాపురం: మండల పరిధిలోని కొన్నూర్ గ్రామంలో ఫ్రెండ్ యువజన సంఘం సభ్యులు నవరాత్రోత్సవాల సందర్భంగా దుర్గామాత విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. కాగా ఫ్రెండ్ యువజన సంఘం సభ్యులకు గుడుషా రూ.16 వేలతో సొంతంగా దుర్గామాత విగ్రహాన్ని ఇప్పించారు. ఈ సందర్భంగా గుడుషాను సంఘం సభ్యులు, గ్రామస్తులు అభి నందించారు. కార్యక్రమంలో యువకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఆత్మకూరు మండలంలో..

ఆత్మకూరు పట్టణంతో పాటు వివిధ గ్రామాల్లో నవరాత్రోత్సవాల్లో భాగంగా గురువారం దుర్గాదేవి విగ్రహాలను ప్రతిష్ఠించారు. నీలకంఠేశ్వర స్వామి దేవాలయంలో స్వర్ణకారుల ఆధ్వర్యంలో, బాలభీమేశ్వరిస్వామి ఆలయం, కన్యకా పరమేశ్వరి ఆలయం, వాసవి, వనిత క్లబ్ ఆధ్వర్యంలో అమ్మ వారిని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికు మార్ యాదవ్, స్వర్ణకారులు సంఘం నాయకులు గాడి లక్ష్మీనారాయణ, స్వర్ణకారులు జిన్నారం శ్రీను, రవి, భీమ్, వినయ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.





పెబ్బేరు పట్టణంలో బతకమ్మ ఆడుతున్న మహిళలు

రేచింతలలో..

ఆత్మకూరు మండల పరిధిలోని రేచింతల గ్రామంలో శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా గురువారం రంగనాయకస్వామి ఆలయ ప్రాంగణంలో దుర్గాదేవి విగ్రహాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూరులో పూజలు చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్



మదనాపురంలో పూజలు చేస్తున్న గ్రామస్తులు



రేచింతలో పూజలు చేస్తున్న గ్రామస్తులు

ఈనెల 6న కామ్రేడ్ లక్ష్మీదేవమ్మ సంస్మరణ సభ

- సీపీఎం జిల్లా కార్యదర్శి ఎం.డీ జబ్బార్

నవతెలంగాణ- వనపర్తి

వనపర్తి జిల్లా కేంద్రం నాగవరం రోడ్డులోని కళ్యాణ సాయి ఫంక్షన్ హాల్ లో ఈనెల 6వ తేదీన కామ్రేడ్ ఎస్ఎస్.లక్ష్మీదేవమ్మ సంస్మరణ సభను నిర్వహించనున్నట్లు సీపీఎం వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం.డీ జబ్బార్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సంస్మరణ సభకు ముఖ్యవక్తులుగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ తమ్మినేని వీరభద్రం, మాజీ ఎంపీ, సీపీఎం కేంద్ర కమిటీ మాజీ సభ్యులు పెనుమల్లి మధు, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి.చిన్నారెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ జాన్‌వెస్లీ, మాజీ ఎంపీ, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రావుల చంద్రశేఖర్‌రెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి విజయరాములు పాల్గొంటారని తెలిపారు. సంస్మరణ సభకు సీపీఎం జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

మెడికల్ సీట్లు సాధించిన విద్యార్థులకు సన్మానం



విద్యార్థులను సన్మానిస్తున్న మజీ సర్పంచ్ సత్యం, గ్రామ పెద్దలు

నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండలంలోని అజ్జకోలు గ్రామానికి చెందిన నిఖిల్, ప్రీతి, నిహారిక, నిఖిత ఎంబీబీఎస్ సీట్లు సాధించినట్లు గ్రామ మాజీ సర్పంచ్ వాకిట సత్యం తెలిపారు. గురువారం ఆయన గ్రామ పెద్దలతో కలిసి సీట్లు సాధించిన విద్యార్థులు, వారి తల్లితండ్రులను అభినందించి సన్మానించారు. మంచిగా చదివి గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు తల్లితండ్రులు ప్రోత్సాహం, గ్రామస్తుల సహకారం ఉండాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాగితాల తిరుపతి రెడ్డి, డైరెక్టర్ కుర్వ నరసింహులు, రాములు గౌడ్, రాజిరెడ్డి, నారాయణ, పరుషరాంరెడ్డి, కృష్ణయ్య, సురేందర్ రెడ్డి, విద్యార్థుల తండ్రులు సాయిబాబా,సుదర్శన్, జయ రాములు, కరగడ్ల మల్లేష్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

సింగంపేటలో..



బన్నీకుమార్‌ను సన్మానిస్తున్న గ్రామస్తులు

ఆత్మకూరు: అమరచింత మండలంలోని సింగంపేట గ్రామానికి చెందిన చెందిన రాజన్న, మంజుల కుమారుడు బన్నీకుమార్ వికారాబాద్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు సాధించాడు. గురువారం గ్రామస్తులు బన్నీని సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీచర్ బాలస్వామి, ఆశీర్వాదం, నరేష్,పెద్ద మన్యం తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధి కోసం రూ.50 వేల విరాళం

నవతెలంగాణ- పెబ్బేరు

పెబ్బేరు మండలంలోని యాపర్ల గ్రామానికి చెందిన సూదిరెడ్డి శ్రీహరిరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధి కోసం గురువారం రూ.50 వేల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి నరేందర్ రెడ్డి జ్ఞాపకార్థం తాను చదువుకున్న పాఠశాల అభివృద్ధి కోసం విరాళం అందజేశానన్నారు. పాఠశాల భవనం శిథిలావస్థకు చేరిందని భవనం మరమ్మతు కోసం గ్రామ పెద్దలకు నగదు అందజేశానని అవసరమైతే మరింత డబ్బు ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా శ్రీహరి రెడ్డికి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.



నగదు అందజేస్తున్న శ్రీహరిరెడ్డి

సరైన సమయంలో చికిత్స చేయిస్తే ప్రాణాలు కాపాడొచ్చు

నవతెలంగాణ- వనపర్తి

ఏదైనా విష సర్పాల కాటుక గురైనప్పుడు సరైన సమయంలో చికిత్స చేయిస్తే ప్రాణాలను కాపాడవచ్చని డీఎంహెచ్‌ఓ జయచంద్ర మోహన్ అన్నారు. వనపర్తి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 30వ తేదీన గోపాల్‌పేట మండలం ఏదుట్ల గ్రామానికి చెందిన తెలుగు బాలమ్మ ఇంట్లో పని చేసుకుంటున్న సమయంలో నాగుపాము కాటు వేసిందన్నారు. గమనించిన ఇంటి పక్కవారు, గ్రామస్తులు వనపర్తి జిల్లా కేంద్రంలోని స్నేక్ సొసైటీ వ్యవస్థాపకుడు కృష్ణసాగర్ సమాచారం ఇచ్చారు. కృష్ణసాగర్ వెంటనే బాలమ్మను ప్రభుత్వ ఆసు పత్రికి చేర్చారన్నారు. ఆసుపత్రి డ్యూటీ డాక్టర్ బాలమ్మను వైద్య పరీక్షలు నిర్వహించి చికిత్స ప్రారంభించారు. పాముకాటుకు గురైన మహిళను 25 నిమిషాల్లోనే ఆస్పత్రికి చేర్చడం వల్ల బాలమ్మకు ప్రమాదం తప్పిందన్నారు.

కృష్ణ సాగర్ మాట్లాడుతూ వర్షాకాలంలో పాములు ఎక్కువగా సంచరిస్తాయని, ఇంటి పరిసర ప్రాంతాల్లో ఎలుకలు, కప్పలు ఇంట్లోకి చొరబడ కుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇంటి పరిసరాల్లో రంధ్రాలు ఉండకుండా చూడాలన్నారు. ఎవరికైనా పాములు కనబడితే తనకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ- మదనాపురం

మదనాపురం మండలంలోని దంతనూర్ గ్రామానికి చెందిన హెూటల్ ఎల్లమ్మ అనారోగ్యంతో గురువారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గజ్జల నాగన్న గ్రామ నాయకులతో కలిసి ఎల్లమ్మ కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వీరి వెంట గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ఉప్పరి వెంకటన్న, నాయకులు గుగ్గిళ్ల రాములు, కిరణ్, చుక్క దామోదర్, ఉప్పరి కురుమన్న మహేశ్వర్ రెడ్డి, ఉప్పరి నారాయణ, దారమోని కురుమన్న తదితరులు ఉన్నారు.

సంకల్ప యజమానిపై చర్య తీసుకోవాలి

- కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న
- రైతులకు నష్టపరిహారం ఎకరాకు రూ.5లక్షలు ఇవ్వాలి



నవతెలంగాణకందనూలు

కల్తీ విత్తనాలు అమ్ముతున్న సంకల్ప ఫర్టిలైజర్ యజమానిపై చర్యలు తీసుకోవాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు అంతటి కాశన్న డిమాండ్ చేశారు. గురువారం ఫర్టిలైజర్ షాపు ముందు రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని కేవీపీఎస్ ఆధ్వర్యంలో ఆందోలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని పుల్లారెడ్డి ఆస్పత్రి ముందు సంకల్పన ఫర్టిలైజర్ షాపులో చర్ల ఇటిక్యాల గ్రామాల రైతులకు చాపల సాంబయ్య, చాపల చిన్న రామచంద్రయ్య, ఉప్పరి సత్యనారాయణ, కావలి కురుమయ్య కావాలి రామకృష్ణ అనే రైతులు సంకల్ప షాప్‌లో పుల్లారెడ్డి చౌరస్తా దగ్గర వరి విత్తనాలు సీడు రామకృష్ణ తీసుకొని 28 రోజులకు నాటిన తర్వాత 50 రోజులకు ఎన్నో ఎదుగుదలలేదన్నారు. కల్తీ విత్తనాలు అమ్మడంతోనే రైతులు నష్టపోతున్నారని తక్షణమే రైతుకు ఎకరాకు రూ.5లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం అగ్రికల్చర్ ఏడీ, ఏవో సంకల్పాన్ని షాపు దగ్గరికి వచ్చి షాపును పరిశీలించి రైతుల పంటను చూసిన తర్వాత నష్టపరిహారం వచ్చే విధంగా చేస్తానని హామీ ఇచారు. సరిగా పంట రాకపోవడంతో, ఎదుగుదల లేకపోవడంతో రామకృష్ణ అనే సీడు ను కల్తీ విత్తనాలు అమ్ముతున్న సంకల్పం యజమాన్యంపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు అనుమగల సత్యనారాయణ, రామకృష్ణ, సంబయ్య తదితరులు పాల్గొన్నారు.

పండుగొస్తుంది.. పెండింగ్ బిల్లులు చెల్లించండి

- కేజీబీవీ టెండర్ దార్ల ఆవేదన..!



నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

జిల్లాలోని కేజీబీవీలకు వివిధ సరుకులు సరఫరా చేస్తున్న టెండర్‌దారుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని గురువారం డీఈఓ గోవిందరాజులుకు వినతి పత్రం అందజేశారు.జిల్లాలో ఉన్న 21 కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాలకు చికెన్, మటన్, పండ్లు, గుడ్లు, పాలు, కిరాణా సరుకులు ఇతర కూరగాయలు సరఫరా చేస్తున్న టెండర్‌దారులకు గత ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ 2024 వరకు , 5నెలల నుండి (పెండింగ్) బిల్లులు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, దసరా పండుగ సమీపిస్తున్న ఇంకా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో కేజీబీవీలకు సంబంధించిన బడ్జెట్ ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఇకపై బిల్లులు చెల్లిస్తేనే పాఠశాలలకు సరుకులు సరఫరా చేస్తామున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పెండింగ్ బిల్లులు త్వరగా చెల్లించి, దసరా పండుగను ఆనందంగా చేసుకొనుటకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



నవతెలంగాణ-కందనూలు

మహాత్మా గాంధీ 155వ జయంతి సందర్భంగా తెలంగాణ స్మారక నిధి ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని గాంధీ జ్ఞాన మందిర్ లో నిర్వహించిన కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికి చెందిన ప్రభుత్వ రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు రఘురాం, రాజశేఖర్ రావు మరియు వివిధ స్వచ్ఛంద సంస్థల రాష్ట్ర స్థాయి బెస్ట్ లెక్చరర్ అవార్డు గ్రహీత, ప్రయివేటు టీచింగ్ ఫ్యాకల్టీ ఫిజిక్స్ అరుణ్ కుమార్ లను సామాజికంగా చేస్తున్న సేవలను గుర్తించి శాలువా, జ్ఞాపిక మరియు ప్రశంసా పత్రాలతో ఘనంగా సన్మానించారు.నేటి ప్రపంచ వ్యాప్తంగా సత్యం, అహింస,శాంతి,ప్రేమ వంటి ఆయుధాలే మానవాళి అనుసరించాల్సిన మార్గాలని, గాంధీజీ స్ఫూర్తితో మనమంతా జీవించాలని వక్తలు ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ స్మారక నిధి రాష్ట్ర అధ్యక్షుడు జి.వి.సుబ్బారావు, సుప్రీంకోర్టు జర్నల్ ముఖ్య సలహాదారు జస్టిస్ పి.యస్.నారాయణ, ప్రముఖ కవి ఆచార్య కసిరెడ్డి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలోనే కుల సంఘాలకు సముచిత న్యాయం : మాజీ సర్పంచ్ ఆనంద్

నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

కాంగ్రెస్ పాలనలోనే అన్ని కులాలకు సముచిత న్యాయం లభిస్తుందని మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో పట్టణంలోని 24 కుల సంఘాలకు ఒక కోటి 7లక్షల నిధులు మంజూరయ్యాయి. కుల సంఘాల భవనాల నిర్మాణంతోపాటు, ప్రహరి గోడల నిర్మాణం, సీసీ రోడ్ల నిర్మాణానికి ఈ నిధులు వెచ్చించనున్నారు. ఈ మేరకు పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో గురువారం ఆనంద్ కుమార్ వివిధ కుల సంఘాల నాయకులకు ప్రొసిడింగ్ పత్రాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు కుల సంఘాలను గాలికి వదిలేశాయని మండి పడ్డారు. కసిరెడ్డి ఎన్నికల ముందిచ్చిన హామీ మేరకు కుల సంఘాల భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఆయనకు కుల సంఘాల ప్రతినిధుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, మిరియాల శ్రీనివాస్ రెడ్డి, శనవాజ్ ఖాన్, జమ్ముల శ్రీకాంత్, సంతు యాదవ్, తదితరులున్నారు.

అట్టహాసంగా వాసవి మాత శోభాయాత్ర

నవతెలంగాణ-కందనూలు

దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయ ఆవరణలో నిర్వహించే 54వ శరన్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మార్కెట్ యార్డులోని శివాలయం నుండి వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం వరకు సాంప్రదాయ రీతిలో చెక్కభజనలు కోలాటం బతుకమ్మలతో నిర్వహించిన శోభాయాత్ర అట్టహాసంగా కొనసాగింది. ఉత్సవ కమిటీ అధ్యక్షులు బిల్లా కంటి రజిత హరిబాబు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి శోభాయాత్రను ప్రారంభించారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు పాండురంగ శర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. వాసవి మాత భక్తులకు బాల త్రిపుర సుందరీ దేవి అలంకరణలో దర్శనమిచ్చారు.



నవతెలంగాణ సమగ్ర తెలుగు దినపత్రిక
3
నాగర్‌కర్నూల్
శుక్రవారం | అక్టోబర్ 04, 2024 | www.navatelangana.com

రుణమాఫీ కానీ రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్.దేశ్యా నాయక్



నవతెలంగాణ-ఉప్పునుంతల

రుణమాఫీ కానీ రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్.దేశ్యా నాయక్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గురువారం సీపీఎం మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా ఆయన హాజరై మాట్లాడుతూ ఇంకా 50శాతానికి పైగా మిగిలి ఉన్నా రైతులకు వెంటనే రెండు లక్షల రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో వేసే రైతు భరోసాను ఇప్పటికి రబీ సీజన్ ప్రారంభమైనప్పటికీ కూడా రైతుల ఖాతాల్లో జామచేయలేదన్నారు. రైతులకు వెంటనే రైతు భరోసా నగదును రైతుల ఖాతాలో జమ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సి.ఆంజనేయులు, మండల కార్యదర్శి సి.నాగరాజు, మండల కమిటీ సభ్యులు కె.హుస్సేన్, కిష్టయ్య, రాములు, వెంకటయ్య పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలు పకడ్బందీగా నిర్వహించాలి

- రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి
- సన్నరకం వరి ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్



నవతెలంగాణ-కందనూలు

ఖరీఫ్ సీజన్ వరి కొనుగోలు కేంద్రాలు పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కలెక్టర్లకు సూచించారు. గురువారం హైదరాబాద్ అంబేద్కర్ సచివాలయం నుంచి ఖరీఫ్ ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లు, డీఎస్సీ సర్టిఫికెట్ల వెరిఫికేషన్.. అపాయింట్‌మెంట్ ఆర్డర్ల ప్రక్రియను రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు అగ్రికల్చర్ మార్కెటింగ్, అధికారులతో నీటిపారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, సీఎస్ శాంతి కుమారితో కలిసి ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోనీ వీడియో కాన్ఫరెన్సు హాల్ నుండి కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, అదనపు కలెక్టర్లు కె.సీతారామారావు, దేవ సహాయం, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి మాట్లాడుతూ వరి కొనుగోలు కేంద్రాల్లో కలెక్టర్లు పూర్తిస్థాయిలో దృష్టి సారించాలని కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా 60 లక్షల 73 వేల ఎకరాల్లో వరి ధాన్యం సాగు చేయబడిందని, దానికనుగుణంగా జిల్లాల వ్యాప్తంగా ఖరీఫ్ సీజన్ వరి కొనుగోలు కేంద్రాలు పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి వరి కొనుగోలు కేంద్రాలు పెంపు రైతులకు ఇబ్బంది లేకుండా అధికారులు పూర్తిస్థాయి వరి కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లా కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాల నిర్వహణ బాధ్యతలు గల సహకార శాఖ ద్వారా, ఐకేపీ, మెప్మా కేంద్రాలు రాష్ట్రంలో 7వేలకు పైగా ఏర్పాటు చేయనున్నట్లు, ప్రతి గ్రామంలో దొడ్డు రకం వరి ధాన్యం, సన్న రకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు వేరువేరుగా ఏర్పాటు చేయాలన్నారు. అందుకు తగ్గ ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని సూచించారు. వరి ధాన్యం ఎంఎస్‌పీ ధర ఏ గ్రేడ్ రకానికి రూ.2320, సాధారణ రకానికి రూ.2300గా ఉన్నదని, సన్న రకం వరి ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 బోనస్‌ను రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తుందన్నారు. రైతుల దగ్గర నుంచి సేకరించిన ధాన్యం మిల్లలకు చేరేవరకు కొనుగోలు కేంద్రాలు బాధ్యత తీసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాల పర్యవేక్షణలో రెవెన్యూ సిబ్బందిని, వ్యవసాయ శాఖ అధికారులను ఉపయోగించుకోవాలని సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి ఒక ప్రత్యేక నెంబర్‌ను కేటాయించాలని ప్రతి బస్తాపై ఆ కొనుగోలు కేంద్రం నెంబర్లను ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి సన్న రకం వరి ధాన్యం రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ శాఖకు సూచించారు. తెలంగాణ డీఎస్సీ 2024 ఫలితాల మెరిట్ ఆధారంగా ఎంపికైన ఉపాధ్యాయుల ఒరిజినల్ సర్టిఫికెట్లను వెరిఫికేషన్ ప్రక్రియను అత్యంత వేగవంతంగా పూర్తి చేసి అర్హత సాధించిన ఉపాధ్యాయుల జాబితాను రూపొందించి, ఈ నెల 9న ఉపాధ్యాయ నియామక పత్రాలను అందించేందుకు కలెక్టర్లు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. ఈనెల 9 సాయంత్రం 4గంటలకు ఎల్బీ స్టేడియంలో ఎంపికైన ఉపాధ్యాయులకు నియామక పత్రాలను అందజేయు కార్యక్రమానికి జిల్లాల అధికారులు పూర్తిస్థాయిలో బాధ్యత తీసుకోవాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో వరి కొనుగోలు కేంద్రాలను నిర్వహిస్తున్న, సహకార శాఖ ద్వారా ఐకేపీ, మెప్మా, సెంటర్ నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకుని కేంద్రాలను నిర్వహించాలన్నారు. సన్న రకం వరి ధాన్యానికి, దొడ్డు రకం వరి ధాన్యంకు విడివిడిగా కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలోని వ్యవసాయ శాఖ మార్కెటింగ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. రైతులకు ఇబ్బంది కలుగకుండా గన్ని బ్యాగులు, సుతిలి వంటివి అందుబాటులో ఉంచాలన్నారు. మార్కెటింగ్ అధికారులు వరి కొనుగోలు కేంద్రాలకు అందిస్తున్న టార్పాలిన్లు, మాయిచ్చర్ మిషన్స్, వేయింగ్ మిషన్స్, గన్ని బ్యాగులు లాంటి అంశాలపై అధికారులను ప్రణాళిక బద్ధంగా ఉండాలని ఆదేశించారు. రైతుల వద్ద కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని మిల్లర్లకు చేర్చే వరకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వరి కొనుగోలు కేంద్రాల పకడ్బందీ నిర్వహణకై ఎంఈఓ, ఎస్సై, తహసీల్దార్ లతో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మెరిట్ ఆధారంగా అర్హత సాధించి, ఎంపికైన ఏ ఉపాధ్యాయుడికి ఉద్యోగాల్లో నష్టం వాటిల్లకుండా, ప్రతి అభ్యర్థి ధ్రువపత్రాల పరిశీలన పూర్తి చేసేందుకు, మరిన్ని టీమ్‌లను పెంచి, మండల విద్యాధికారులు, ఉపాధ్యాయుల సహకారాలను తీసుకొని, ధ్రువపత్రాల పరిశీలనను పకడ్బందీగా చేపట్టాలని విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. జిల్లాలో ఉపాధ్యాయ అర్హత పరీక్షల్లో ఎంపికైన ఉపాధ్యాయుల జాబితా ఆధారంగా 1:3 నిష్పత్తి ప్రాతిపదికన అభ్యర్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లను 100శాతం పూర్తిచేసి ఈనెల 9న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంకు ఎంపికైన ఉపాధ్యాయులను తీసుకెళ్లేందుకు తగిన ఏర్పాట్లను సిద్ధం చేయాలని డీఈఓకు ఆదేశించారు. అదేవిధంగా రానున్న రెండు రోజుల్లో రోజువారీగా వెరిఫికేషన్ ప్రక్రియకు టీమ్లను పెంచి, ఎంపికైన జాబితా ఆధారంగా త్వరగా వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

డిజిటల్ కార్డుల సర్వే పకడ్బందీగా నిర్వర్తించాలి

- కలెక్టర్ బాదావత్ సంతోష్







నవతెలంగాణ-కందనూలు

కుటుంబ డిజిటల్ కార్డుల సర్వే పకడ్బందీగా నిర్వర్తించాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. గురువారం నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు ఉయ్యాలవాడలో గుడ్లనర్వ జ్యోతి ఇంటి దగ్గర కుటుంబ సభ్యుల వివరాలను నమోదు చేసుకుంటున్న మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు, వారి సిబ్బందిని కలెక్టర్ వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం నుంచి పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన ప్రాంతాల్లో ఎలాంటి లోపాలు లేకుండా డిజిటల్ ఫ్యామిలీ కార్డు సర్వే క్షేత్రస్థాయి (డోర్ టు డోర్) పరిశీలన పూర్తి చేయాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోను ఉదయం 10 గంటల నుండి సర్వే ప్రక్రియ మొదలు కావాలన్నారు . ముందుగా గ్రామాలలో ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే నిర్వహిస్తున్నట్లు ప్రచారం చేయాలన్నారు. తద్వారా గ్రామంలో ఉన్న ప్రజలందరూ వారి వారి కుటుంబ సభ్యులకు తెలిపిన ఆధారాలతో సిద్ధంగా ఉండాలని, సర్వే బృందం వచ్చిన సందర్భంలో సర్వే నిర్వహణ సులభతరం అవుతుందన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే నిర్వహణ పరిశీలన కొరకు జిల్లా ప్రత్యేక అధికారిగా రవి(ఐఏఎస్)ను ప్రభుత్వ నియమించిందన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డుల్లో ఏ ఏ అంశాలను పొందుపరచాలన్న వివరాలను నివేదిక రూపంలో అందజేస్తారన్నారు. ఈనెల 3 నుంచి 7 వరకు 5రోజుల పాటు నిర్వహించే ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వేలో కుటుంబ సభ్యుల వివరాల నమోదు, మార్పులు, చేర్పుల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ఎటువంటి పొరపాట్లకు తావివ్వవద్దన్నారు. ఈ సర్వే నిర్వహణ బృందాలకు ప్రజలు వారి కుటుంబాలకు సంబంధించిన అన్ని వివరాలు అందజేయాలన్నారు. ఈ సర్వే నిర్వహణకు అధికారులకు, ప్రజలు సహకరించాలన్నారు.

బిజినేపల్లి : మండలంలోని బోయాపూర్ గ్రామంలో చేపడుతున్న డిజిటల్ సర్వేను తప్పులకు తావులేకుండా పక్కగా చేపట్టాలని ఉమ్మడి జిల్లా స్పెషల్ కలెక్టర్ రవికుమార్ అన్నారు. మండలంలోని బోయాపూర్‌లో గురువారం పైలెట్ ప్రొగ్రాంగా ఆర్డీవో సురేష్ ప్రారంభించిన డిజిటల్ సర్వేను స్పెషల్ కలెక్టర్ పరిశీలించి మాట్లాడారు. ఆయన వెంట తహసీల్దారు జనుంపల్లి శ్రీరాములు, ఎంపీడీఓ కతలప్ప, ఎంపీవో నరసింహులు, పంచాయతీ కార్యదర్శి సుస్మీత, మాజీ సర్పంచ్ మాజీ సర్పంచి పి.రాఘవులు, మిద్దె బాలయ్య, దాసర్ల వెంకటస్వామి అంగన్వాడీ టీచర్ చెన్నమ్మ తదితరులు ఉన్నారు.

వెల్దండ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన డిజిటల్ ఫ్యామిలీ కార్డుతో రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతాయని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. బుధవారం కల్వకుర్తి నియోజకవర్గంలోని వెల్దండ మండలం కంటోన్‌పల్లిలో తెలంగాణ రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన తెలంగాణ ఫ్యామిలీ డిజిటల్ కార్డు కొరకు సర్వేను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం గ్రామంలో ఐమాక్స్ లైట్‌లో ఏర్పాటుకు భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్, తహసీల్దార్ కార్తీక్ కుమార్, ఆర్ఐ శంకర్, మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ సంజీవ్ కుమార్ యాదవ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోతిలాల్ నాయక్, సింగిల్ విండ్ డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, గ్రామ మాజీ సర్పంచి పెద్ది రామకృష్ణ, మాజీ ఉపసర్పంచ్ సురేందర్, మండల నాయకులున్నారు.

పారదర్శకంగా సర్టిఫికెట్ల పరిశీలన చేపట్టాలి : కలెక్టర్

మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి : తెలంగాణ డీఎస్సీ 2024 ఫలితాల్లో నాగర్‌కర్నూల్ జిల్లాలో డీఎస్సీ క్వాలిఫై అయి 1:3 నిష్పత్తి ప్రకారం ఎంపికైన అభ్యర్థుల అందరికీ ఫోన్ కాల్స్ ద్వారా తప్పనిసరిగా సమాచారమిచ్చి ఒరిజినల్ సర్టిఫికేట్ వెరిఫికేషన్ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, సజావుగా చేపట్టాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ జిల్లా విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో 2024 డీఎస్సీ నియామక ప్రక్రియలో భాగంగా రాత పరీక్షలో ఎంపికైన ఉపాధ్యాయ అభ్యర్థుల ఒరిజినల్ సర్టిఫికెట్ల పరిశీలనను గురువారం జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో కొనసాగుతున్న ధ్రువపత్రాల పరిశీలన కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. రోజుకు ఎంతమంది అభ్యర్థుల ధ్రువపత్రాలను పరిశీలిస్తున్నారని, ఏయే అంశాలను పరిగణంలోకి తీసుకుంటున్నారని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈనెల 5 వరకు మెరిట్ జాబితా ఆధారంగా 1:3 ప్రకారం ఎంపికైన ఉపాధ్యాయ అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలనను చేపట్టాలని ధ్రువపత్రాలను పరిశీలించాలన్నారు. అర్హత పొందిన ఏ ఒక్క అభ్యర్థి నష్టపోకుండా ఒరిజినల్ ధ్రువపత్రాలను జాగ్రత్తగా పరిశీలించాలన్నారు. అవసరమైతే పరిశీలన కేంద్రాలను పెంచి ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. జిల్లాకు సంబంధించిన 285 పోస్టులకు గాను 885మంది అభ్యర్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లను ఉదయం 10గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు పరిశీలిస్తున్నామని, ఈ సర్టిఫికెట్ల పరిశీలనకు హాజరయ్యే అభ్యర్థుల దరఖాస్తు పత్రంతో పాటు, గెజిటెడ్ ఆఫీసర్ ధ్రువీకరణతో రెండు సెట్ల జిరాక్స్ పత్రాలు, ఒరిజినల్ పత్రాలను పరిశీలిస్తున్నట్లు డీఈఓ గోవిందరాజులు కలెక్టర్‌కు వివరించారు. కలెక్టర్ వెంట ప్రభుత్వ పరీక్షల నిర్వహణ అధికారి రాజశేఖర్ రావు, కార్యాలయ పర్యవేక్షకులు నాగేందర్, నోడల్ అధికారి కురుమయ్య, సెక్టోరియల్ అధికారులు షర్ఫుద్దీన్, నూరుద్దీన్, మురళీధర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, తిరుపతయ్య వెంకటేశ్వర శెట్టి పాల్గొన్నారు.

ఘనంగా కేవీపీఎస్ ఆవిర్భావ దినోత్సవం



నవతెలంగాణ-కల్వకుర్తి

కల్వకుర్తి పట్టణంలో కేవీపీఎస్ 26వ ఆవిర్భావ దినోత్సవం గురువారం స్థానిక నాయకులు ఘనంగా నిర్వహించారు. కేవీపీఎస్ మండల అధ్యక్షులు కురుమయ్య పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి పులిజాల పరుశరాములు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సామాజిక పోరాటాల వారధి కేవీపీఎస్ అని గుర్తు చేశారు. 1998 అక్టోబర్ 2న కేవీపీఎస్ ఆవిర్భవించిందన్నారు. కుల నిర్మూలన కోసం అనేక పోరాటాలు నిర్వహించి విజయం సాధించిందన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టంతో పాటు దళితులకు రెండెకరాల స్మశాన స్థలం, కులాంతర మతాంతర వివాహాలు చేసుకున్న వారికి ప్రోత్సాహకాలు అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బొల్లె జగన్, మండల అధ్యక్షులు మంత్రి వెంకటయ్య, యూటీఎఫ్ నాయకులు రాధాకృష్ణ, విజయ్ కుమార్, కృష్ణయ్య, రజక వృత్తిదారుల సంఘం ఉపాధ్యక్షులు మేకల కృష్ణయ్య, సీఐటీయూ అధ్యక్షుడు ఆంజనేయులు,జగదీష్, ప్రసాద్ ఉన్నారు.

తాడూరు : కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆవిర్భవ దినోత్సవ సందర్భంగా మండల కేంద్రంలో కేవీపీఎస్ కావాలి కాశన్న గురువారం జండా ఆవిష్కరించారు. అనంతరం కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటికాశన్న మాట్లాడుతూ కేవీపీఎస్ ఏర్పడి 26ఏళ్ల సందర్భంగా రాష్ట్రంలో అనేకమైన చట్టాలను సాధించిందన్నారు. కార్యక్రమంలో పరశురాం, చంద్రయ్య, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

- తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాసులు



నవతెలంగాణ-కందనూలు

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం భారతదేశ రైతాంగానికిచ్చిన హామీలన్నీ అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్‌లో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో లకీంపూరి కేరిలో రైతుల ఊచకోతకు నిరసనగా చనిపోయిన రైతులకు నివాళులు అర్పించారు. అనంతరం రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు రైతాంగ పోరాటాలు ఉధృతం చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలు తీసుకువచ్చిన సందర్భంగా దేశవ్యాప్తంగా రైతాంగ పోరాట ఫలితంగా ఆ చట్టాలని వాపస్ తీసుకున్న సంగతి తెలిసిందే ఆ పోరాట సందర్భంగా ఉత్తరప్రదేశ్‌లోని లక్కింపూరి కేరిలో అప్పటి హోం శాఖ సహాయ మంత్రి కుమారుడు రైతులు శాంతియుతంగా నిరసన చేస్తుంటే రైతులపై కారుతో తొక్కించి రైతులను, జర్నలిస్టులను చంపినా నేటికీ ఆ కిరాతకునిపై చర్యలు నామమాత్రంగా ఉన్నాయని, కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. బీజేపీ ప్రభుత్వం హరిత విప్లవ పితామహుడు డాక్టర్ స్వామినాథన్‌కు మరణించిన తర్వాత భారతరత్న ఇవ్వడం కాదు ఆయన సూచించిన మద్దతు ధరల చట్టం చేసి పార్లమెంటులో ఆమోదించాలని, అప్పుడే ఆయనకు నిజమైన నివాళి అన్నారు దేశవ్యాప్తంగా రైతులు పండించే పంటలకు శాస్త్రీయ పద్ధతిలో మద్దతు ధరలు నిర్ణయించి అన్ని రకాల పంటలను ప్రభుత్వాలే కొనుగోలు చేయాలన్నారు. అలా చేసినప్పుడే రైతులకు న్యాయం జరుగుతుందన్నారు. విద్యుత్ సవరణ చట్టాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలన్నారు. దేశానికి అన్నం పెడుతున్న రైతులకు కనీస పెన్షన్ ఇవ్వాలని, పంటలకు సరిపడు పెట్టుబడి బ్యాంకుల ద్వారానే ఇప్పించాలని డిమాండ్ చేశారు. రాబోయే భవిష్యత్తులో దేశవ్యాప్తంగా రైతాంగ సమస్యలు పరిష్కారం కోసం రైతు సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు సి.బాల్ రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి లక్ష్మణ్, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు, డీవైఎఫ్ఐ నాయకులు మధు, నాయకులు సత్యనారాయణ, డి.శ్రీను, ఆది రాములు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

బీసీ కులాలను మూడు స్రవంతులుగా వర్గీకరించి గణించాలి

బీఎల్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంఎం.గౌడ్

నవతెలంగాణ-అచ్చంపేట

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోయే కుల జనగణన అనంతరం స్థానిక సంస్థల్లో బీసీ కులాల రిజర్వేషన్లను మూడు స్రవంతులుగా అభివృద్ధి చెందిన బీసీలు, వృత్తి కులాల బీసీలు, సంచార జాతులకు చెందిన బీసీలుగా వర్గీకరించి 42శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని బహుజన లెఫ్ట్ ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంఎం.గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన నవతెలంగాణతో మాట్లాడుతూ తెలంగాణ సమాజంలో దాదాపు 65శాతం ఉన్న బీసీ కులాల జనాభాలో మున్నూరుకాపు, గౌడ, ముదిరాజ్, పద్మశాలి, యాదవ్ కులాలు, మిగిలిన బీసీ వృత్తి కులాలైన విశ్వకర్మ, రజక, విశ్వబ్రాహ్మణ, వడ్డెర, కుమ్మరి, అరెకటిక, మేదరి, మేర, సంచార జాతులకు చెందిన బీసీ(ఎ) కులాల కంటే ఆర్థిక రాజకీయ సామాజిక సాంస్కృతిక రంగాల్లో కొంత వరకు అభివృద్ధి చెందిన విషయం తెలిసిందే. కాబట్టి కుల జనగణన సందర్భంగా బీసీ కమిషన్ బీసీ కులాలను మూడు స్రవంతులుగా వర్గీకరించి గణించాలన్నారు. 1991 నుండి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గతంలో కాంగ్రెస్, ప్రస్తుతం బీజేపీ అనుసరిస్తున్న ఆధిపత్య పెట్టుబడిదారీ అనుకుల ఆర్థిక విధానాల వల్ల దేశంలోని ఉత్పత్తి జాతులైన వృత్తి కులాల ఆర్థిక మూలాలు ధ్వంసం చేయబడ్డాయన్నారు. దేశ ఉత్పత్తిలో ప్రధాన భాగస్వాములైన వృత్తి కులాలు నేడు దేశంలో కోట్లాది మంది పరాయికరించబడ్డారు. అందులోనూ సంచార జాతులైతే దేశంలో రెండవ శ్రేణి పౌరులుగా బతుకులెల్లాదిస్తున్నారు. దేశ జనాభాలో దాదాపు 20కోట్ల మంది సంచార జాతుల ప్రజల సమస్యలు ఏ రాజకీయ పార్టీ మేనిఫెస్టోలో కానీ, ఉద్యమ కార్యాచరణలో కానీ కనిపించదన్నారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, టీడీపీ, వైసీపీ తదితర ఆధిపత్య కులాల యాజమాన్యంలో రాజకీయ పార్టీల్లో తమ ఆధిపత్యమే ఉండేవిధంగా పకడ్బందీ వ్యూహం అమలు చేయడం ద్వారా, ఏ పార్టీ అధికారంలో ఉన్న ఆధిపత్య కులాల ఆర్థిక రాజకీయ సాంస్కృతిక పెత్తనమే అమలు చేసే విధంగా రూపకల్పన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆధిపత్య కుల సంఘాలు ఏ రాజకీయ పార్టీకి బహిరంగంగా మద్దతు ఇస్తామని ప్రకటించిన సందర్భమే ఉండదు. కానీ బీసీ కుల సంఘాలకు చెందిన కొందరు ఆధిపత్య కులాల యాజమాన్యంలో రాజకీయ పార్టీలకు ఊడిగం చేసే విధంగా ఎన్నికల సందర్భంగా వ్యవహరిస్తారని మండిపడ్డారు.

'షీ-టీమ్స్‌తో మహిళ, బాలికలకు పూర్తి భద్రత'



నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

జిల్లాలో షీ-టీమ్ పోలీసు బృందాల సేవలను మహిళలు, బాలికలు ఎల్లవేళలా వినియోగించుకోవాలని జిల్లా అడిషనల్ ఎస్పీ సిహెచ్.రామేశ్వర్ సూచించారు. వివరాల్లోకి వెళితే, సెప్టెంబర్‌లో జిల్లా షీ-టీం పోలీస్ సిబ్బంది మహిళలను, విద్యార్థినులను వేధిస్తున్న పోకిరిలను అదుపులోకి తీసుకొని వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించామన్నారు. వచ్చిన 17 ఫిర్యాదులలో 8 కౌన్సిలింగ్ ద్వారా, 9 ఎఫ్ఐఆర్, 18 అవగాహన కల్పిస్తామన్నారు. షీ-టీమ్స్ బృందాలు ప్రభుత్వ మహిళా కళాశాల, బాలికల విద్యాసంస్థల్లో నిరంతరం అవగాహన తరగతులు నిర్వహిస్తుందన్నారు. పనిచేసే ప్రదేశాలలో మహిళలు ఎలాంటి వేధింపులకు గురైన షీ-టీమ్ పోలీసుల సేవలను తప్పక వినియోగించుకోవాలని, మహిళల వివరాలు గోప్యంగా ఉంటాయన్నారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100కు లేదా 8712657 676కు ఫిర్యాదు చేస్తే, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులు, మహిళలకు విద్య చాలా ముఖ్యమైనదని, మీకు ఎలాంటి సమస్యలు ఉన్న వెంటనే షీ-టీమ్ వాట్సాప్ నెంబర్‌కు ఫోన్ చేసి చెప్పాలని, మీకు తెలియ కుండా షీ-టీమ్ విద్యాసంస్థల వద్ద, రద్దీ ప్రదేశాల్లో సివిల్ డ్రెస్‌లో నిత్యం నిఘాతో ఉంటారన్నారు. విద్యాసంస్థల్లో మానవ అక్రమ రవాణా, పోక్సో చట్టాల గురించి, బాల్య వివాహాల పరిణామాల గురించి, ఈవ్ టీజింగ్, బాడ్ టచ్, టి సేఫ్ తదితర అంశాలపై, సోషల్ మీడియా పరిణామాలపై, సైబర్ క్రైమ్స్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలనే అంశాలపై, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి సోషల్ మీడియా వల్ల జరుగు నష్టాల గురించి తరచుగా అవగాహన కల్పిస్తామన్నారు.

ప్రయాణాలు చేసేవారు ఇంట్లో వస్తువులు, నగదుపై జాగ్రత్తలు తీసుకోవాలి : డీఎస్పీ

- పిల్లలు ఏం చేస్తున్నది తల్లిదండ్రులు గమనిస్తుండాలి



నవతెలంగాణ-తిమ్మాజిపేట

దసరా పండుగ సందర్భంగా చుట్టాల ఇండ్లకు ఇతర ప్రాంతాలకు వెళ్లే వారు తమ ఇంట్లోని విలువైన వస్తువులు, నగదుపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నాగర్‌కర్నూల్ డీఎస్పీ శ్రీనివాస్ సూచించారు. గురువారం తిమ్మాజి పేట పోలీస్ స్టేషన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇంట్లో విలువైన వస్తువులను లేదా డబ్బు గాని ఇంట్లో పెట్టి వెళ్లకుండా బ్యాంకులో గాని లేదా వెంట తీసుకువెళ్లాలని ఆయన కోరారు. ఇంట్లో విలువైన వస్తువులు గాని డబ్బు గాని పోయిందని తర్వాత బాధపడే కంటే ముందు జాగ్రత్తలు తీసుకోవడమే మేలన్నారు. పేకాట, కోడి పందాలు వంటి జూదాలకు యువత దూరంగా ఉండాలని సూచించారు. గ్రామాలలో గంజాయి, డ్రగ్స్ పేద కుటుంబాలకు చెందిన కొందరు యువకులు అలవాటు పడ్డారని, దానివల్ల యువకుల ఆరోగ్యం చెడిపోవడంతో పాటు కుటుంబాలు రోడ్డున పడే ప్రమాద ముందన్నారు. తమ పిల్లలు ఏం చేస్తున్నది తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. డ్రగ్స్ గాని, గంజాయి గాని సరఫరా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కాగా అట్రాసిటీ కేసు విచారణ చేసినట్లు డీఎస్పీ తెలిపారు. ఆయన వెంట ఎస్ఐ నరేందర్ రెడ్డి ఉన్నారు.

బిజినేపల్లి : మండలంలోని వివిధ గ్రామంలో ఉన్నటువంటి ప్రజలు దసరా పండుగ సందర్భంగా సొంత ఊర్లకు వెళ్లేవారు జాగ్రత్తగా ఉండాలని స్థానిక ఎస్సై నాగశేఖర్ రెడ్డి తెలిపారు. గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పండుగ సందర్భంగా కాలనీలోని, వీధిలో ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా తిరుగుతున్నట్లు అనుమానం వస్తే డయల్ 100కు ఫిర్యాదు చేయాలని, లేని పక్షంలో స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారమివ్వాలన్నారు. ఒకవేళ ఇంట్లో విలువైన వస్తువులు ఉంటే ఇంట్లో పెట్టకుండా బ్యాంకు లాకర్లలో లేదా వెంబడి తీసుకుపోవాలన్నారు.

డీఎస్సీ అభ్యర్థుల ధ్రువపత్రాల .. పరిశీలన కేంద్రాన్ని తనిఖీ చేసిన : కలెక్టర్



నవ తెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహంలో ఏర్పాటు చేసిన డీఎస్సీ అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన కేంద్రాన్ని గురువారం కలెక్టర్ సిక్తా పట్నా నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆ కేంద్రంలో విద్యాశాఖ ఏర్పాటు చేసిన కౌంటర్లను, సౌకర్యాలను పరిశీలించారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఆ కేంద్రంలో పలు ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సహాయ కేంద్రం (హెల్ప్ డెస్క్) ను పరిశీలించి కలెక్టర్ వారిని అభినందించారు. కొత్తగా ఉపాధ్యాయ వృత్తి లోకి ప్రవేశించేందుకు డీఎస్సీ పరీక్ష రాసి సర్టిఫికెట్ వెరిఫికేషన్ కు వచ్చిన అభ్యర్థులకు సహాయ కేంద్రం ద్వారా సలహాలు, సూచనలు చేస్తూ సహకరించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘనీ, సెక్టోరియాల్ అధికారులు శ్రీనివాస్, నాగార్జున రెడ్డి, ఉపాధ్యాయ సంఘాల నాయకులు యాదగిరి జనార్ధన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, తిరుపతి, షేర్ కృష్ణారెడ్డి నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

నేడు సమీక్ష సమావేశం

నవతెలంగాణ - ధన్వాడ

గత వారంలో మరికల్‌లో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశం సమయాభావంతో రద్దు కావడంతో తేది.04.10.2024 (శుక్రవారం) మధ్యాహ్నం 12.00 గంటలకు ధన్వాడ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న స్టేట్ లెవల్ బాలికల కుస్తీ పోటీలు ప్రారంభోత్సవ కార్యక్రమం, అనంతరం మధ్యాహ్నం 01.00 గంటలకు ధన్వాడ తహసీల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార దిశగా నియోజకవర్గ శాసన సభ్యురాలు డాక్టర్. చిట్టెం. పర్ణికారెడ్డి ధన్వాడ పట్టణ , మండలంలోని అన్ని గ్రామాలలో ముఖ్యంగా తండాలలో విద్య ,వైద్యం ,ఆరోగ్య ,పారిశుద్ధ్య , మురికి కాలువలు , తాగునీటి , సాగునీటి , రోడ్డు రవాణా గ్రామాలకు సంబంధించి ఇంకా ఏవైనా సమస్యలు ఉంటే వాటి పై సవివరంగా తెలుసుకొని త్వరితగతిన నివారణ చర్యలకు మండల అన్ని శాఖల ప్రభుత్వ అధికారుల ముందు గ్రామస్తుల సమక్షంలో గ్రామాల సమస్యల నివారణకు సమీక్ష సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. అన్ని గ్రా మాల ,తండాల ప్రస్తుత , మాజీ ప్రజా ప్రతినిధులు , నాయకులు , కార్యకర్తలు ఇట్టి సమీక్ష సమావేశానికి హాజరై మీ మీ గ్రామాలలో నెలకొన్న సమస్యలపై ఎమ్మెల్యేకి సవివరంగా తెలియచేసి ప్రభుత్వ అధికారుల ముందు గ్రామాల సమస్యల సత్వర నివారణ చర్యలకు చర్చించుటకు అన్ని గ్రామాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

మద్యం సేవించి వాహనాలు నడపరాదు : పీఎస్ఐ

నవతెలంగాణ - నారాయణపేట



ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు..గురువారం జిల్లా కేంద్రంలో పీఎస్ఐ గాయత్రి ఆధ్వర్యంలో నారాయణపేట పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీ నిర్వహించారు. పలు వాహనదారులకు బ్రీత్ అనలైజర్ తో డ్రంకన్ కండిషన్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా శిక్షణ ఎస్సై గాయత్రి మాట్లాడుతూ వాహన దారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదని మద్యం సేవించి వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోయే అవకాశం ఉంటుందని తెలిపారు. కావున వాహన దారులు మద్యం సేవించి వాహ నాలు నడప రాదని కోరారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారికి జరిమానాతో పాటు జైల్ శిక్ష విధించడం జరుగు తుందని, మద్యం సేవించిన కేసులు పునరా వృత్తం అయితే వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. దాంతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయ డం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఆంజనేయులు, పోలీసులు వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

ఐటీ అండ్ కమ్యూనికేషన్ ..
నూతన ఎస్సైగా ఎం.పవన్ కుమార్

నవతెలంగాణ - నారాయణపేట



నారాయణపేట ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అండ్ కమ్యూని కేషన్ నారా యణ పేట విభాగానికి నూతన ఎస్సైగా ఎం.పవన్ కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు కమ్యూనికేషన్ విభాగంలో పనిచేస్తున్న ఎస్ఐ నవీన్ కుమార్ హైదరాబాద్ సైబర్ సెక్యూరిటీ విభాగానికి బదిలీ అయ్యారు.నూతన ఎస్ఐ ఎం.పవన్ కుమార్ జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్‌ను ఎస్పీ కార్యాల యంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ ఆయనకు శుభాకాం క్షలు తెలిపారు.

ఎంపీడీవోలో ప్రత్యేకాధికారుల సమీక్ష సమావేశం

- ట్రైనింగ్ కలెక్టర్ గరీమా నరుల



నవతెలంగాణ - మరికల్

మరికల్ ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఎంపీడీవో కొండన్న ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యదర్శులకు, ప్రత్యేకాధికారులకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశానికి నారాయణపేట ట్రైనింగ్ కలెక్టర్ గరీమా నరుల ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా ట్రైనీ కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్యం విధిగా నిర్వహించాలని, ఇచ్చిన పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్య క్రమంలో తాసిల్దార్ జమీల్, ఎంపీడీఓ కొండన్న, ఎంపీ ఓ పావని, సూపరింటెంట్ సోమయ్య, వివిధ గ్రామాల ప్రత్యేకాధికారులు, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు, ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మరికల్‌లో ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు

నవతెలంగాణ - మరికల్



మరికల్ మండల కేంద్రంలో పాత కుర్వ గేరి శ్రీశ్రీశ్రీ భ్రమరాంబిక మల్లికా ర్జున శివాలయంలో వీరశైవ లింగాయత్ ఆధ్వర్యంలో దేవీ నవరాత్రి ఉత్సవాల సంద ర్భంగా మొదట రోజు బాల త్రిపుర సుందరి దేవి అవతారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు మరికల్ ఎస్ఐ మురళి నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప న్యాయవాది, వీరవసంతో , గోబ్బురి జగదీష్, శివకుమార్ బసప్ప రామకృష్ణ, తిరుపతయ్య, అశోక్, నారాయణ, మండలంలోని చిత్తనూర్, పసుపుల, ఎక్లాస్ పూర్, పెద్ద చింతకుంట, ఏలిగండ్ల, మండల పరిధిలోని గ్రామలలో దేవీ నవరాత్రి ఉత్సవాలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

విద్యార్థిని అభినందించిన కలెక్టర్



నవతెలంగాణ - నారాయణపేట

రెడ్ 3కే రన్‌లో రాష్ట్రస్థాయి ప్రథమ బహుమతి సాధిం చిన జిల్లాకు చెందిన కిరణ్ కుమార్‌ను కలెక్టర్ సిక్తా పట్నాయక్ అభినందించారు. గురువారం జిల్లా సంక్షేమ అధికారి ఖలీల్ రాష్ట్ర స్థాయి ప్రథమ బహుమతి సాధించిన కిరణ్ కుమార్ ను కలెక్టర్ చాంబర్ వరకు తీసుకువెళ్లి చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలెక్టర్ ను కలిశారు. ఈ సందర్భంగా ఖలీల్ ఇటీవల హైదరాబాదులో నిర్వహించిన రెడ్ 3 కే రన్ లో జిల్లాలోని గూడూరు గ్రామానికి చెందిన కిరణ్ కుమార్ రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి సాధించినట్లు కలెక్టర్‌కు తెలిపారు. రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతిని నారాయణపేట జిల్లాకు తీసుకువచ్చిన కిరణ్ కుమార్‌ను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించి, శాలువా మోమెంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారి ఖలీల్, వెల్ఫేర్ అధికారి మసూద్ తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా డిజిటల్ కుటుంబ సర్వే నిర్వహించాలి : కలెక్టర్

నవతెలంగాణ - నారాయణపేట

తెలంగాణ డిజిటల్ కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అతి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డిజిటల్ ఫ్యామిలీ కార్డు కోసం పైలెట్ ప్రాజెక్టు కింద నారాయణపేట జిల్లాలో ఎంపిక చేసిన మక్తల్ నియోజకవర్గంలోని కొత్తపల్లి, నారాయణపేట మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డు, నారాయణపేట నియోజకవర్గం లోని దామరగిద్ద మండలం అయ్యవారిపల్లి గ్రామంలో గురువారం కొనసాగుతున్న ఇంటింటీ సర్వేను కలెక్టర్ పరిశీలించారు. ముందుగా ఊట్కూరు మండలం కొత్తపల్లి గ్రామాన్ని సందర్శించిన కలెక్టర్ ఇంటింటి సర్వే ను ఎన్ని బృందాలతో చేపడుతున్నారని, సర్వే నమోదులో ఏమైనా సమస్యలు ఉత్పన్నమవుతున్నాయా అని సర్వే బృంద సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. గ్రామ పంచాయతీ సెక్రెటరీ, అంగన్వాడీ కార్యకర్తతో పాటు మరో ఇద్దరు సిబ్బందితో కలిపి మొత్తం 10 బృందాలు సర్వే చేస్తున్నట్లు ఉట్కూర్ ఎంపీడీవో కలెక్టర్‌కు తెలిపారు. గ్రామంలో 172 కుటుంబాల ఆధారంగా సర్వే జరుగుతోందని, కొత్త కుటుంబాల వివరాలను ఆధార్ కార్డు ద్వారా నమోదు చేస్తున్నట్లు సర్వే బృందం కలెక్టర్‌కు వివరించారు. కుటుంబంలో పెద్ద వయసు కలిగిన మహిళా ఉంటే ఆమె పేరునే ప్రామాణికంగా తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కొత్తపల్లి గ్రామానికి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విశాలాక్షి సూపర్ వైజర్‌గా ఉన్నారని, సర్వే ఫామ్ లలో ఆమె సంతకాలు ఉండేలా చూసుకోవాలని సర్వే సిబ్బందికి తెలిపారు. తమ గ్రామానికి రోడ్డు వేయించాలని గ్రామస్తులు కొందరు కలెక్టర్ ను కోరగా.. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ సంబంధిత అధికారులకు సమస్య గురించి చెప్పాలని ఎంపీడీవోకు సూచించారు. అనంతరం కలెక్టర్ నారాయణపేట మున్సిపాలిటీ పరిధిలోని పైలెట్ వార్డు అయిన 15 వ వార్డులో ఓ ఇంటికి వెళ్లి డిజిటల్ సర్వే తీరును పరిశీ లించారు. గ్రామాల్లో, పట్టణ ప్రాంతాల్లో నిర్వహించే సర్వేలో ఏమైనా వ్యత్యాసం ఉందా అని సర్వే ఫామ్ ను చూశారు. ఎలాంటి తప్పులు లేకుండా సర్వే చేయాలని బృందాన్ని ఆదేశించారు. అక్కడి నుంచి కలెక్టర్ మరో పైలెట్ గ్రామమైన దామరగిద్ద మండలంలోని అయ్యవారిపల్లి ని సందర్శించి అక్కడా కొనసాగుతున్న సర్వేను పరిశీలించి, అధికారులకు సిబ్బందికి తగిన సల హాలు,సూచనలు ఇచ్చారు.ఆ గ్రామంలో 85 కుటుంబాల సర్వేకు నాలుగు బృందాలను ఏర్పాటుచేసి సర్వేను కొనసాగిస్తున్నట్లు ఆ మండల సూపర్ వైజర్ అయిన ఆర్డిఓ మధుమోహన్ కలెక్టర్ కు వివరించారు. గ్రామంలో 85 కుటుంబాలే ఉన్నా అదనంగా కొత్తగా మరో 13 కుటుంబాల సర్వే కూడా చేస్తున్నట్లు సర్వే సిబ్బంది తెలిపారు. పైలెట్ కింద ఎంపికైన గ్రామలు, వార్డులో ఏ ఒక్క కుటుంబం మిస్ కాకుండా సర్వే చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామానికి చెందిన వృద్ధురాలైన బసమ్మకు ఆధార్ కార్డు లేని కారణంగా పింఛన్ రావడం లేదని ఓ యువకుడు బసమ్మను తీసుకువచ్చి కలెక్టర్ కు



చూపించాడు. బసమ్మకు పింఛన్ ఎందుకు రావడం లేదో , ఆధార్ కార్డు ఎందుకు ఇవ్వలేదో తెలుసుకుని వివరాలు తనకు ఇవ్వాలని కలెక్టర్ ఆ మండల ఎంపీడీవోను ఆదేశించారు. అయితే సర్వే గురించి ఆయా గ్రామాలలో సర్వే ఎందుకోసం జరుగుతుందో తెలుసా అని కలెక్టర్ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ప్రభుత్వం ఫ్యామిలీ డిజిటల్ కార్డులు అందజేస్తుందని, అందులో భాగంగానే నారాయణపేట జిల్లాలో మక్తల్ నియోజక వర్గంలోని కొత్తపల్లి గ్రామాన్ని, నారాయణపేట మున్సిపాలిటి లో 15వ వార్డును, దామరగిద్ద మండలంలోని

అయ్యవారిపల్లి ని ఎంపిక చేసి సర్వే చేయిస్తున్నామని, ఇదే మాదిరిగా జిల్లా మొ త్తం త్వరలోనే ఇదే సర్వే చేస్తారని తెలిపారు. ఆయా కార్యక్రమాలలో ఉట్కూర్ ఎంపీడీవో ధనుంజయ గౌడ్, ఎంపీఓ లక్ష్మీ నరసింహ, నారాయణపేట మున్సిపల్ కమిషనర్ సునీత, దామరగిద్ద ఎంపీడీవో సాయి లక్ష్మి, ఎంపీఓ, పంచాయతీ సెక్రెటరీలు తదితరులు పాల్గొన్నారు.

దసరా సెలవుల్లో ఊరెళ్తున్నారా.. జరభద్రం : ఎస్పీ

నవ తెలంగాణ - నారాయణపేట

ఊళ్లకు వెళ్ళే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవా లని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ గురు వారం ఒక ప్రకటనలో తెలిపారు. దసరా పండుగ సందర్భంగా జిల్లా ప్రజలకు, అధికారులకు ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. దసరా పండుగ సందర్భంగా పిల్లలకు సెలవులుండటంతో చాలా మంది ప్రయా ణాలు చేస్తారని, ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారని పేర్కొన్నారు. దసరా పండగ దృష్ట్యా చోరీల ని యం త్రణకు ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు. రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీలు నిర్విరా మంగా ఏర్పాటు చేస్తున్నామని, ముందస్తు దొంగతనాల నిర్మూలనకు క్రైమ్ పోలీసుల ద్వారా నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. తల్లి తండ్రులు తమ పిల్లలని గమ నిస్తూ ఉండాలి అని చెరువులు, బావులు, కుంటాల దగరకు వెళ్ల కుండా చూసుకోవాని పేర్కొన్నారు.

దసరాకి ఊరెళ్లే వారికి సూచనలు..

నారాయణపేట లో ప్రజలు తమ కాలనీలు, ఇళ్ల, పరిసరాలు, షాపింగ్ మాళ్లలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలని, ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలన్నారు. విలువైన వస్తువులను స్కూటర్ డిక్కీల్లో, కారులలో పెట్టడం చేయరాదు. ద్విచక్ర వాహనాలు, కారులను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలి, రోడ్లపై నిలుపరాదని, బీరువా తాళాలను ఇంట్లో ఉంచరాదు, తమతోపాటే తీసుకెళ్లాలి. ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలని సూచించారు. గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచాలని, ఎక్కువ రోజులు విహారయాత్రల్లో ఉంటే పేపర్, పాల వారిని రావద్దని చెప్పాలి. ఆరుబయట వాహనాలకు హాండిల్ లాక్‌తో పాటు వీల్ లాక్ వేయాలి. వాచ్ మెన్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. కాలనీలో దొంగతనాల నివారణకు స్వచ్ఛందంగా



కమిటీలను నిర్వహించు కోవాలి. కమిటీ సభ్యులు ఎప్పటికప్పుడు పోలీసులకు అందుబాటులో ఉంటూ అనుమానాస్పద, కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్ లేదా నారాయ ణపేట పోలీసు కంట్రోల్ రూమ్ నెంబర్ 8712670399 కాల్ చేసి పోలీసు వారికి సమాచారం ఇవ్వాలనీ తెలిపారు.

ర్యాగింగ్ కు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు : షీ టీమ్



నవ తెలంగాణ - ఊట్కూర్

ర్యాగింగ్ కు పాల్పడితే చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని షీ టీం పోలీసు బాల రాజు అన్నారు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు పలు సామాజిక అంశాలు అయినా ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, డ్రగ్స్, గంజాయి,ట్రాఫిక్ చట్టాలు, ప్రతిరోజు గేమ్స్ ఆడాలని,తదితర విషయాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా షి టీమ్ పోలీసులు బాలరాజు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత ఉద్యోగాలు సాధించాలని అన్నారు.కాలేజీల్లో ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ వల్ల విద్యార్థులు భయంతో సూసైడ్ చేసుకునే అవకాశాలుంటాయి కాబట్టి అలాంటి వాటికి దూరంగా ఉండాలని, సూచించారు చాలా మంది విద్యార్థులు చదువులు మధ్యలో ఆపేయడం జరుగుతుందని. ఎవరైనా ర్యాగింగ్ కు పాల్పడితే పేట షీ టీం సెల్ నంబర్ 8712670398 పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాగే విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని గంజాయి, డ్రగ్స్ కి బానిసలై తమ లక్ష్యాలను నెరవేర్చుకోక ఇతర చెడు వ్యసనాలకు అలవాటు పడటం జరుగుతుందని కావున అలాంటి వాటికి దూరంగా ఉండి చదువుపై శ్రద్ధ కనబరిచి తమ నైపుణ్యాలను పెంపొందించుకొని ఉన్నతంగా ఎదగాలని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలన్నారు విద్యార్థులు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలంటే ప్రతిరోజు గేమ్స్ ఆడాలని ఏదో ఒక గేమ్ పై మక్కువ చూపాలని జేమ్స్ ఆడడం వల్ల ఆరోగ్యంగా ఉండడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో, షీ టీం పోలీసులు బాలరాజు, చెన్నయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా అమ్మవారి విగ్రహ ఊరేగింపు



నవ తెలంగాణ - ఊట్కూర్

మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో త్రిశక్తి పీఠాధిపతి ఆదిత్య పరాశ్రీ ఆధ్వర్యంలో గురువారం దుర్గామాత అమ్మవారి విగ్రహాన్ని పడమటి ఆంజనేయ స్వామి దేవాలయం నుంచి గ్రామ పురవీధుల గుండా అంబాత్రయ క్షేత్రానికి భాజా భజంత్రీలు, బ్యాండ్ మేళాలు, బైండ్ల వారి నృత్యాలతో మాల ధారణ భక్తుల భజనలతో తోపాటు గ్రామ భక్తుల ఆట పాటలతో తరలించారు. ఈ కార్యక్రమంలో దొరోల్ల కృష్ణయ్య, మహేష్ గౌడ్, ఆంజనేయులు గౌడ్, నాగిరెడ్డి, గుడిసె రాజప్ప భక్తులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - మక్తల్

మక్తల్ పట్టణంలో వెలిసిన వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో వాసవీ మాత బాలా త్రిపుర సుందరి దేవి అలంకరణలో దర్శనం ఇచ్చారు, ఉదయం గణపతి ప్రార్ధన స్వస్తి పుణ్యా వచనం ధ్వజారోహణం కంకణ ధారణ నవకలశ స్థాపన, సాయంత్రం బతుకమ్మ, ఆటపాటలతో , దండియా నృత్యాలతో దసరా నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి, ఉదయం నుంచి భక్తులు అమ్మవారిని దర్శించు కుని తమ కోరికలు తీర్చుకుం టున్నారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ గత 18 సంవత్సరాలుగా అమ్మవారి దసరా నవరాత్రి ఉత్సవా లను ఘనంగా జరుపుకుంటున్నామని, ఈ సంవత్స రం కూడా భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారిని దర్శించుకోవాలని, కోరిన కోరికలు తీర్చే కొంగు



బంగారంగా అమ్మవారు కొలువై ఉన్నారని, అమ్మ వారి గుడి స్థాపన సమయంలో చిన్న జీయర్ స్వామి వారు సాక్షాత్తు అమ్మవారి ఇక్కడ వచ్చి కొలువై ఉన్నారని ఈ క్షేత్రం ఎంతో పవిత్రమైనదని ఇక్కడ ఏదైనా కోరిక కోరుకుంటే ఖచ్చితంగా నెరవేరుతుందని స్వామివారు చెప్పారు. సాయంత్రం అమ్మవారు అశ్వ వాహనం పై దర్శనమిచ్చారు.మొదటి రోజు చిన్నారులు, మహిళలు, పురుషులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు, అనం తరం వచ్చిన భక్తులకు అల్పాహారం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, ఆర్య వైశ్య మహిళా సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం, పట్టణ ప్రజలు, భక్తులు, చిన్నారులు పాల్గొన్నారు.



శారదకు ఘన సన్మానం



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలంలోని దేశాయ్ పల్లి గ్రామానికి చెందిన శారద మొదటి ప్రయత్నంలోనే డీఎస్సీలో ఎస్‌జీటీలో జిల్లాలో ఓపెన్ కేటగిరిలో 28వ ర్యాంకు సాధించి ఉపాధ్యాయురాలుగా ఎంపిక కావడం పట్ల సీపీఐ(ఎం)దామరగిద్ద మండల బృందం ఘనంగా శాలువాతో సన్మానించారు. అనం తరం మిఠాయిలు పంచి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గోపాల్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం అంటే ఎంతో కష్ట పడి చదివితే తప్పా వచ్చే అవకాశం లేదని అన్నారు. పోటీ ప్రపంచంలో గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వ పాఠశాల లో చదివి ఓపెన్ కేటగిరిలో ఉద్యోగం సాధించి యువతకు ఆదర్శంగా నిలిచారన్నారు. ఉపాధ్యాయురాలుగా సమాజానికి ఉపయోగ పడి మంచి పౌరు లను తయారు చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అంజిలయ్య గౌడ్ , లాలప్ప, ఆంజప్ప, రాములు వారి తల్లి తండ్రులు లాలప్ప, వెంకటేశ్వమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బతుకమ్మ సంబరాలు



నవ తెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలోని సివిల్ లైన్ లో గల లిటిల్ స్టార్ హై స్కూల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గురువారం బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థులు రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి బతుకమ్మ సంబురాలు జరుపుకున్నారు. చిన్న పెద్ద తారతమ్యం లేకుండా బతుకమ్మ సంబరాలలో ఆడి ,పాడి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెట్ ప్రిన్సిపాల్ పీ. ఉమా మనోహర్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం బతుకమ్మ సంబరాలు జరుపు కుంటున్నట్లు తెలిపారు. బతుకమ్మ అశ్వయుజ శుద్ధ పాడ్యమి ముందు రోజు ఎంగిలిపూల బతుకమ్మ తో ప్రారంభమై దుర్గాష్టమి రోజున సద్దుల బతుకమ్మతో ముగుస్తుందని తెలిపారు. కరువు కాటకాల నుండి ప్రజలను కాపాడాలని భగవంతుని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాల బృందం రేణుక, ఉష, కీర్తి, శశికళ, వేదశ్రీ, చంద్రకళ, కృష్ణవేణి, స్రవంతి, పాఠశాల డైరెక్టర్ జయశ్రీ, సుధావాణి, సాయులు, గణేష్ నాయక్, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

మల్లెలవాని చెరువు అలుగు..
పునర్నిర్మాణం చేయాలి : రైతులు



నవ తెలంగాణ - నారాయణపేట

నారాయణపేట మండలం కోటకొండ గ్రామంలోని మల్లెల వాని చెరువు అలుగు గత నెలలో కురిసిన భారీ వర్షాలతో చెరువు పూర్తిగా నిండడంతో అలుగు పారి చెరువు పాక్షికంగా దెబ్బ తినడం జరిగింది. దీంతో కోటకొండ గ్రామ రైతులు రెవెన్యూ ఇరిగేషన్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో రెవెన్యూ అధికారులు ఇరిగేషన్ అధికారులు వచ్చి అలుగు దగ్గర నీరు పోవడానికి జేసీబీతో అలుగు గోడను తీశారు. దాంతో కొద్దిగా వాటర్ వెళ్ల డంతో మల్లెల చెరువు వెనకాల ఉన్న ఎస్సీ కాలనీ (మాల గేరి) ప్రజలు మాట్లా డుతూ వర్షాలు తగ్గుముఖం పట్టాయని సీపీఐ (ఎంఎల్)మాస్‌లైన్ మండల కార్యదర్శి నరసింహ ఆధ్వర్యంలో గ్రామ రైతులు, కాలనీ ప్రజలు కలిసి కలెక్టర్ సిక్తా పట్నాయక్‌కు వినతిపత్రాన్ని సమర్పించారు. మల్లెల చెరువు అలుగు పునర్నిర్మాణం పూర్తిగా చేసి భవిష్యత్తులో ఎలాంటి వర్షాలకు ప్రమాదం లేకుండా పునర్ నిర్మించాలని కలెక్టర్‌కు వివరించినట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో గుండెగారి లక్ష్మప్ప, తీగలి రఘు. బాయికాడి రాజు, ఎదురింటి నర సింహ, జెట్టి అంజి, జెట్టి శ్రీను, బల్ల చంద్రప్ప, బల్లరాజు, ఎదురింటి రాము లు. రైతులు గ్రామ యుకులు పాల్గొన్నారు.

వీవీప్యాట్లు, ఈసీఐఎల్ హైదరాబాద్‌కు తరలింపు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

పార్లమెంట్ ఎన్నికల సమయంలో పనిచేయని వీవీ ప్యాట్లను ఈ.సీ.ఐ.యల్.హైదరాబాద్‌కు తరలిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ తెలిపారు.గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో గల ఈ.వీ.యం గోడౌన్ ను రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈవీఎం గోదాంలో నెలసరి తనిఖీలో భాగంగా గోదాంలో ఉన్న అన్ని ఈవీఎంలు, వీవీ ప్యాట్లను సమగ్రంగా పరిశీలించారు. అనంతరం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి, హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు.. 2024 పార్లమెంట్ ఎన్నికలలో పోలింగ్ సమయంలో పనిచేయని (8) వీవీ ప్యాట్లను సక్రమంగా పని చేయని వాటిని హైదరాబాద్‌లోని ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఈసీఐఎల్)కు సురక్షితంగా తరలించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గద్వాల్ తహసీల్దార్ మల్లికార్జున్, ఎన్నికల విభాగం సూపరిడెంట్ నరేష్, వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు, తదితరులు, పాల్గొన్నారు.

డిజిటల్ కార్డుల సర్వేను .. సమర్థవంతంగా పూర్తి చేయాలి

- స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసరావు



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ఫ్యామిలీ డిజిటల్ కార్డుల సర్వేను సమర్థవంతంగా పూర్తి చేయాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసరావు అధికారులనుఆదేశించారు.గురువారం కేటీదొడ్డి మండలంలోని మైల గడ్డ గ్రామంలో ఫ్యామిలీ డిజిటల్ కార్డ్ సర్వే తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిజిటల్ కార్డ్‌ల జారీ కోసం పైలెట్ ప్రాజెక్టు కార్యక్రమం కింద చేపడుతున్న ప్రయోగాత్మక ఇంటింటి సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా ప్రతి ఇంటింటికి వెళ్లి వారి పూర్తి సమాచారాన్ని సర్వే ఫారంలో నమోదు చేసుకోవాలని అధికారులకు సూచించారు. ఇంటి యజమాని గా మహిళా పేరు ఉండాలని, తదుపరి కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేయాలని సూచించారు. సర్వేను పకడ్బందీగా తప్పులు లేకుండా కుటుంబం లో ఎంత మంది ఉన్నారో, వారి వివరాలు నమోదు చేయాలని అన్నారు. వివరాలు సేకరించిన అనంతరం కుటుంబ సభ్యుల ఫోటోలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీఓ కృష్ణ మోహన్ ,ఇంచార్జ్ తహసీల్దార్ శివ శంకర్,ఆర్.ఐ దేవేందర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్ రెడ్డి, అంగన్వాడీ టీచర్స్,తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకోండి : ఎస్పీ



నతెలంగాణ - జోగులాంబ గద్వాల

రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉమెన్ సేఫ్టీ వింగ్ పర్యవేక్షణ లో నడిచే భరోసా -సొసైటీ పర్ ప్రొటెక్షన్ ఆఫ్ ఉమెన్ అండ్ చిల్డ్రన్‌ను జిల్లాలో పోలీస్ శాఖ అధ్వర్యంలో నడపబడుతున్నది. అందులో కాంట్రాక్ట్ బేస్ క్రింద వివిధ పోస్టులలో పనిచేయుటకు జిల్లాలో అర్హత గల మహిళలు ఈ నెల 10 వ తేది లోపు క్రింద సూచించిన లింక్ ద్వారా ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు తెలిపారు. కాంట్రాక్టు బేస్ కింద ఒక సంవత్సరం పాటు ఈ పోస్టులకు నియమించి అనంతరం సంవత్సరానికి ఒక సారి వారి నియామకాన్ని పొడగించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శిగా ఈదన్న



నవతెలంగాణ - అలంపూర్

భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సీపీఐ(ఎం) లింగనవాయి గ్రామ కార్యదర్శిగా జీకే ఈదన్న ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రాజు తెలిపారు. గురువారం పార్టీ మూడవ గ్రామసభ మధు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యులు రాజు మాట్లాడుతూ గడిచిన మూడేళ్ల పోరాటాన్ని సమీక్షించి, భవిష్యత్తు లో చేయాల్సిన పోరాటాలకు రూపకల్పన చేస్తామని తెలిపారు. గ్రామంలో, మండలంలో రైతులు, ప్రజలు ఎదుర్కొం టున్న సమస్యలపై పోరాటాలు చేయ నున్నట్లు తెలిపారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, రైతు బీమా, ఇందిరమ్మ ఇండ్లు కట్టివ్వాలని, ఇండ్ల స్థలాలు లేని వారికి ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, సీసీరోడ్లు, వీధి స్తంభాలు, సాగు, తాగునీటి సమస్యలను పరిష్కారం చేయాలని కోరారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని, వాటి అమలు కొరకు దశలవారీగా ప్రజలను సమీకరించి ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పలు తీర్మానాలు చేసి ఆమోదించడం జరిగిందని అన్నారు. పార్టీ గ్రామ కార్యదర్శి ప్రవేశపెట్టిన నివేదికను పార్టీ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారని పేర్కొన్నారు. జిల్లా మహా సభలకు ఐదు మంది పార్టీ సభ్యులను ఎన్నుకోవడం జరిగిందని తెలి పారు. ఈ నెల 6న అలంపూర్ పట్టణంలోని కేవీపీఎస్ కార్యాలయంలో మండల మహాసభ నిర్వహిం చనున్నట్లు తెలిపారు. ముఖ్య అతిథిగా పార్టీ జిల్లా కార్యదర్శి ఏ వెంకటస్వామి వస్తు న్నారని, మండలంలోని పార్టీ సభ్యులు, సానుభూతిపరులు అధిక సంఖ్య లో పాల్గొని మండల మహాసభను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమా వేశంలో శాఖ సభ్యులు నరసింహ, వెంకట్ రాముడు, మధు, రహీం, బీచుపల్లి, సోమశేఖర్, ఆలీ అక్బర్, అచ్యుతానంద, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు, మహిళాల సంక్షేమానికి కృషి

- 19వ వార్డ్ కౌన్సిలర్ శ్రీదేవి గౌతమ్ గౌడ్

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

రైతులు, మహిళాల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని 19వ వార్డ్ మున్సిపల్ కౌన్సిలర్ శ్రీదేవి గౌతమ్ గౌడ్ అన్నారు. గురువారం కొల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని లబ్దిదారులకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలో భాగంగా మహాలక్ష్మి పథకం కింద రూ.500లకు సిలిండర్ పథకానికి సంబంధించిన ప్రొసీడింగ్‌లను19వ వార్డ్ మున్సిపల్ కౌన్సిలర్ శ్రీదేవి గౌతమ్ గౌడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలలో భాగంగా కొల్లాపూర్ మున్సిపాలిటి పరిధిలోని 19వ వార్డులో మహిళలకు రూ.500 వంద లకే సిలిండర్ పథకానికి సంబంధించి ప్రొసీడింగ్ పత్రాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో కొల్లాపూర్ మున్సిపాలిటి అభివృద్ధి పథంలో పరుగులు పెడుతుందని, మంత్రి మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించారని, వార్డులలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీలర్ ప్రభావతి, దిలీప్ , సత్యం కాలనీవాసులు పాల్గొన్నారు.



ఎల్ఓసీ అందజేత



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల /మల్దకల్

జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం నియోజకవర్గంలోని మల్దకల్ మండలం ఎల్కూర్ గ్రామానికి చెందిన బుగ్గన్న కుమారుడు బజారికి రూ.2 లక్షల, గద్వాల టౌన్ నల్లకుంట 21వ వార్డ్ కు చెందిన నవీన్ కుమార్ కి రూ.1. 25 లక్షల చెక్కులను మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన ఎల్ఓసీ లెటర్స్‌ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నాగిరెడ్డి , జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు, మాజీ జెడ్పీటీసీ ప్రభాకర్ రెడ్డి, నాయకులు శేఖర్ రెడ్డి, ఆంజనేయులు, మోషన్న , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ఖరీఫ్ సీజన్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనమల రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం సచివాలయం నుంచి పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారులతో కలిసి ఖరీఫ్ ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లు, డీఎస్సీ సర్టిఫికెట్ల వెరిఫికేషన్ అంశాలపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో ఖరీఫ్ సీ జన్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు పకడ్బందీగా నిర్వహి ంచాలని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరం మేరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్లు పూర్తి బాధ్యతతో సజావుగా కొనుగోలు జరిగే విధంగా ఎప్పటి కప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ ఉండాలన్నారు. ప్రతి గ్రామంలో దొడ్డు రకం వరి ధాన్యం, సన్న రకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు వేరు వేరుగా ఏర్పాటు చేయాలని, అందుకు తగ్గ ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని సూచించారు. వరి ధాన్యం ఎం.ఎస్.పీ. ధర ఏ - గ్రేడ్ రకానికి 2320, సాధారణ రకానికి 2300 రూపాయలుగా నిర్ధారించినట్లు తెలిపారు. సన్న రకం వరి ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల అదనంగా అందించనున్నట్లు తెలిపారు. రైతుల దగ్గర నుంచి సేకరించిన ధాన్యం మిల్లలకు చేరే వరకు కొనుగోలు కేంద్రాలు పూర్తి బాధ్యత తీసుకోవాలని, కొనుగోలు కేంద్రాల పర్యవేక్షణలో రెవెన్యూ సిబ్బందిని , వ్యవసాయ శాఖ అధికారులను ఉపయోగించుకోవాలని సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి ఒక ప్రత్యేక నెంబర్ ను కేటాయించాలని ప్రతి బస్తాపై ఆ కొనుగోలు కేంద్రం నెంబర్లను ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇతర రాష్ట్రాల నుంచి సన్న రకం వరి ధాన్యం రాకుండా పోస్టులు ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖకు సీఎం సూచించారు.తెలంగాణ డీఎస్సీ 2024 ఫలితాల మెరిట్ ఆధారంగా ఎంపికైన ఉపాధ్యాయుల ఒరిజినల్ సర్టిఫికెట్లను వెరిఫికేషన్ ప్రక్రియను శనివారం వరకు పూర్తి చేయాలని అన్నారు. ఈ నెల 9వ తేదీన ఉపాధ్యాయ నియామక పత్రాలను అందించేందుకు కలెక్టర్లు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి కలెక్టర్లను ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ బీ.ఎం. సంతోష్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఐకేపీ, పీఏసీఎస్ నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకుని కేంద్రాలను నిర్వహించాలని, సన్న రకం వరి ధాన్యం, దొడ్డు రకం వరి ధాన్యం సేకరణకు విడివిడిగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, సన్న రకం వరి ధాన్యానికి అదనంగా రూ.500 రూపాయలు ఇవ్వను న్నట్లు రైతులకు తెలియజేయాలన్నారు. రైతులకు ఇబ్బంది కలుగకుండా గన్నీ బ్యాగులు, టార్పాలిన్లు, ప్యాడి క్లీనర్లు, తూ కం యంత్రాలు అందుబాటులో ఉంచాలని అన్నారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని సకాలంలో మిల్లులకు చేరేలా రవాణా సౌకర్యంను ఏర్పాటు చేసుకో వాలని అధికారులను ఆదేశించారు. తాలు, తరుగు పేరుతో రైతులని ఇబ్బందులు గురి చేయరాదని, కొను గోలు కేంద్రాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగు తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మెరిట్ ఆధారంగా అర్హత సాధించి, ఎంపికైన ఉపా ధ్యాయుల ధ్రువపత్రాల పరిశీలన కార్యక్రమాన్ని శనివారం వరకు పూర్తి చేయాలని సూచించారు. ఈ నెల 9వ తేదీన ఎంపికైన ఉపాధ్యాయులకు హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సి ంగ్ రావు, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాస్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ విమల, వ్యవసాయ శాఖ అధికారి సక్రియ నాయక్, జిల్లా మార్కెటింగ్ అధికారి పుష్పమ్మలతో పాటు తదితరులు పాల్గొన్నారు.



పేదల ఇండ్లు కూల్చడమే ఇందిరమ్మ రాజ్యమా..

- బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జి ఎస్ రాజు

నవతెలంగాణ - మల్దకల్

పేదల ఇండ్ల కుల్చడమే ఇందిరమ్మ రాజ్యమా అని బహుజన సమాజ్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్చార్జి బండారి ఎస్ రాజు ప్రశ్నించారు. గురువారం మల్దకల్ మండల కేంద్రం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ. కాంగ్రెస్ ను గెలిపిస్తే ఇందిరమ్మ రాజ్యం వస్తుందని, ప్రజాపాలన కొనసాగిస్తామని మాయమాటలు చెప్పి పేదలతో ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చిన తర్వాత బుల్డోజర్లతో వారి ఇండ్లను కూలదోయడమే ప్రజా పాలనగా కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయోగిస్తున్న బుల్డో జర్లు ధన వంతులు పైకి వస్తే బాగుండేదని, పేదల ఇండ్లపైకి రావడంతో తమ ఓటు వేసి తప్పు చేశామనే మాటను పేదల నోటి నుంచే వినిపిస్తాయ న్నారు. ఆరు గ్యారెంటీల పేరిట అధికార ంలోకి వచ్చి రెండి టిని మాత్రమే అమలు చేసి మిగతా వా టిని ఎగనామం పెట్టారన్నారు. రూ.4000 పింఛను మరిచారని, మహి ళలకు ఇస్తామన్న రూ.2500 ఊసే లేదని, రుణమాఫీ మధ్యలో నిలిపివేశారు, గృహ జ్యోతి అంతంతే అమలవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. డిసెంబర్ 9 కే రెండు లక్షల రుణా లకు దరఖాస్తు చేసుకోవాలని చెప్పి నేడు ఇచ్చిన రుణాలను మాఫీ చేయకపోగా మాయమాటలతో ప్రజలను మోసం చేశారన్నారు. రాష్ట్రం ప్రశాంతంగా ఉంటే ఇచ్చిన గ్యారెంటీలను ప్రశ్నిస్తారని ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ పనులను ముందర పెట్టుకున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమం లో బీఎస్పీ మల్దకల్ మండల అధ్యక్షులు గోవిందు, ప్రధాన కార్యదర్శి నరేష్ తదితరులు పాల్గొన్నారు.



ఎద్దులగూడెంలో ప్రభుత్వ పాఠశాలను పున:ప్రారంభించాలి




నవతెలంగాణ - మల్దకల్

మల్దకల్ మండలంలోని ఎద్దులగూడెం గ్రామ ప్రభు త్వ పాఠశాల మూసివేయడంతో పెద కుటుంబాల పిల్లలు చదువుకు దూరమవుతున్నారని, వెంటనే ఎద్దులగూడెం గ్రామ ప్రభుత్వ పాఠశాలను పున:ప్రారంభించి ఉపాధ్యాయుడిని నియమించాలని ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు, ఎస్సీ , ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మాచర్ల ప్రకాష్ , బీఎస్పీ గద్వాల నియోజకవర్గ ఇన్చార్జి బండారి ఏస్ .రాజు గారు జిల్లా యువ నాయకులు , ఆర్ఎస్పి టీం జిల్లా అధ్యక్షులు బల్గేర సునంద్, ఎద్దులగూడెం గ్రామంలోని ఉన్న ప్రభుత్వ పాఠశాల గత సంవత్సరము నుంచి మూసివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఎద్దులగూడెం గ్రామంలో ఉన్న పేద కుటుంబాల పిల్లలు చదువుకు దూరమవు తున్నారన్నారు. చదువుకు దూరం కావడం వల్ల అజ్ఞానులుగా మారి పేదరికంకి గురవుతారన్నారు. 75 ఏళ్ల స్వాతంత్ర్య భారతదేశంలో ఇప్పటికీ కొన్ని గ్రామాలు విద్యకు దూరం కావడం పేద కుటుం బాల పిల్ల లకు విద్య అందకుండా పోతుందని, ఇది చాలా దుర్మార్గం అన్యాయం అన్నారు. ఇక్కడ పిల్లల రాక పాఠ శాలను మూసి వేయలేదని, ఒక టీచర్ చేసిన తప్పులకు గాను ఆయనను బదిలీ చేసి అక్కడ వేరే ఉపా ధ్యాయుడిని నియమించకుండా ఇక్కడున్న ఎంఈఓ, డీఈవోలు నిర్లక్ష్యం వలన, జిల్లా అధికారుల వలన ఈ పాఠశాల మూసి వేశారన్నారు. మళ్లీ నిరుపేద కుటుంబానికి చెందిన పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పాఠశాలను పున:ప్రారంభించి నూతనంగా నియమించబడ్డ ఉపాధ్యాలయులను పాఠశాలకు నియమించాలని విజ్ఞప్తి చేశారు గ్రామంలో ఉన్న పిల్లలతో పాఠశాల ముందు నిరసన, ఆవేదన వ్యక్తం చేశారు.

కేటీఆర్‌పై చేసిన వ్యాఖ్యాలు అవివేకం, అనైతికం : బీఆర్ఎస్

నవతెలంగాణ - గట్టు

గట్టు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అవివేకం అనైతికంతో మాట్లాడిన లాగా ఉన్నా యని బాసు శ్యామల,హనుమంతు నాయుడు అన్నారు. కేటీఆర్‌పై మంత్రి కొండ సురేఖ చేసిన వ్యాఖ్య లను వారు తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఆరు గ్యారెంటీలు, రూ.2 లక్షల రైతు రుణమాఫీ రైతు భరోసా, పంటనష్ట పరిహారం ,బతు కమ్మ చీరలు అందించడం చేతకాక ప్రజా సమస్యలను పక్కదారి పట్టించే ప్రయత్నంలో భాగంగానే ఉద్దేశపూర్వకంగా మంత్రి హోదాలో ఉండి నిసిగ్గుగా నిర్లజ్జగా మాట్లాడడం సరైంది కాదని , బాధ్యతా రహిత్యంతో కూడిన మాటల్లాగా కనిపిస్తున్నాయని అన్నారు. వాటిని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ క్యాబినెట్ నుంచి కొండా సురేఖను భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శేఖర్ నాయుడు, మోనేష్, శ్రీనివాసులు,. రాము,శ్రీ రాములు, నరసింహులు, వీరేష్, తిమ్మప్ప గౌడ్, రవి, కామేష్ మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...



తిమ్మప్ప స్వామికి బంగారు పూత పోసిన కర్ణాలు వితరణ

నవతెలంగాణ - మల్దకల్

మల్దకల్ మండల కేంద్రంలోని స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి (తిమ్మప్ప స్వామి)కి ధరూర్ మండలం మన్నపురం గ్రామానికి చెందిన శ్యామ్ రావు దంపతులు రెండు తులాల (లక్ష రూపాయలు) విలువ చేసే బంగారు పూత పూసిన కర్ణాలను స్వామివారికి గురువారం అందజేశారు. ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు ఆధ్వర్యంలో సువర్ణ కర్ణాలను అందజేయగా వాటికి పూజలు నిర్వహించి స్వామి వారికి అలంకరించారు.దసరా నవరాత్రి ఉత్సవాలలో స్వామివారికి బంగారు కరణా లను అలంకరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం శ్యామ్ రావు దంపతు లను శేష వస్త్రం, జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు. గత నెలలో నిర్వహించిన సప్తాహ భజన కార్యక్రమంలో పాల్గొని స్వామి సంకీర్తనలు ఆలపించిన గంగాకేడ్ చంద్రకళ వెంకోబరావు కుమారుడు వరదేంద్రను ఆలయ చైర్మన్ శాలువా, జ్ఞాపక తో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, వాల్మీకి పూజారులు తదితరులు పాల్గొన్నారు.



డీఎస్సీ ఎంపిక అభ్యర్థులకు సహకరించండి

- టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

డీఎస్సీకి ఎంపికైన అభ్యర్థులకు వెరిఫికేషన్ అధికారులు సహకరించాలని టి ఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్ కోరారు. టీఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం డి ఎస్ సి 2024 లో ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ జరుగుతున్న ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠ శాలను సందర్శించి అక్కడ అభ్యర్థులు, వెరిఫికేషన్ టీం వారి తో మాట్లాడారు. తర్వాత డీఈఓతో వెరిఫికేషన్‌లో ఎటువంటి తప్పిద్దాలు జరగకుండా చూడాలని కోరారు. ఏమైనా సమస్యలు ఉంటే చెప్పండి వాటిని తప్పకుండా పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కోశా ధికారి చక్రధర్, జిల్లా కార్యదర్శులు వెంకటరమణ, చంద్రకాంత్, మరియు రవికుమార్, బీచుపల్లి, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

డీఎస్సీ అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

జోగులాంబ జిల్లా లో డీఎస్సీ 2024 నియామకం లో 1:3 కి ఎంపికైన ఎస్జీటీ అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన కార్యక్రమం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల చింతలపేట గద్వాల నందు 3వ తేది వరకు 246 మంది అభ్యర్థులు పూర్తి చేసుకున్నారు. గురువారం పరిశీలన కార్యక్రమంను జిల్లా విద్యాశాఖధికారి ఏ. రవీందర్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యవేక్షక అధికారులు సురేష్ ఎంఈఓ, నరేష్ జిహెచ్ఎం, డీసీఈబీ సెక్రటరీ ప్రతాప్‌రెడ్డి, జిల్లా కార్యాలయ పర్యవేక్షకులు రామకృష్ణ, విజయలక్ష్మి, అన్ని మండలా విద్యాధికారులు, పరిశీలనాధికారులు రవీంద్రబాబు ఎంఈఓ , అమరేందర్ రెడ్డి,జీహెచ్ఎం, పాగుంటన్న జీహెచ్ఎం, భాస్కర్ జీహెచ్ఎంలు, సీనియర్ అసిస్టెంట్ రాధాకృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

- జాతీయ బీసీ సంక్షేమ సంఘం

ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు కాళ్ల నిరంజన్



నవతెలంగాణ - కందనూలు

ఉద్యోగులకు భద్రత సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని బీసీ సంఘాల సమావేశంలో నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలో గురువారం బీసీ కార్యాలయంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ కాళ్ల నిరంజన్ , బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు, కాంగ్రెస్ రాజస్థాన్, ఛత్తీస్గఢ్, జార?ండ్,సీపీఎస్ విధానాన్ని రద్దు చేసిందని గుర్తు చేశారు, ఇచ్చిన హామీ మేరకు తెలంగాణలో కూడా సీపీఎస్ ను రద్దు చేయాలని అన్నారు, ఓపీ ఎస్ ప్రకటన కోసం 2.50 లక్షల ఉద్యోగుల కుటుంబాలు ఎదురు చూస్తున్నాయని అన్నారు, అలాగే కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నూతన కమిటీ ఎన్నిక పట్ల బీసీ సంఘాలు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు, సీపీఎస్ విధానం రద్దు అయ్యేంతవరకు వారితో కలిసి బీసీ సంఘాలు పోరాడుతాయని అన్నారు. ఈ సమావేశంలో జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్దన్న యాదవ్, రాష్ట్ర నాయకులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్ గౌడ్, నేష లక్ష్మయ్య, మధు, నవీన్, రాము తదితరులు పాల్గొన్నారు.